News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :297 | ఖమ్మం | బుధవారం, డిసెంబర్ 11, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# మోహన్‌బాబు ఇంటి వద్ద హైడ్రామా

## మీడియాపై మోహన్ బాబు దాడి..

### కెమెరాలు, మైకులు ధ్వంసం



- వివాదం పరిష్కారానికి సన్నిహితుల సమక్షంలో చర్చలు.. విఫలం
- బయటకు వచ్చేసిన మనోజ్.. తిరిగి లోపలికి వెళ్లాక దాడి చేశారని ఆరోపణ
- మీడియా ప్రతినిధిపై మోహన్‌బాబు దాడి..
- అనంతరం అస్వస్థతతో ఆసుపత్రిలో చేరిక

నటుడు మంచు మోహన్‌బాబు కుటుంబ వ్యవహారం మంగళవారం హైడ్రామాకు, ఉద్రిక్తతకు దారితీసింది. హైదరాబాద్ శివారు జల్‌పల్లిలోని మోహన్‌బాబు నివాసంలోకి సాయంత్రం గేట్లు తోసుకుంటూ మనోజ్ ప్రవేశించారు. అనంతరం చిరిగిన చొక్కాతో బయటకు వచ్చారు. తనను బౌన్సర్లు కొట్టారని ఆరోపించారు. ఆ తర్వాత కొందరు మీడియా ప్రతినిధులపై మోహన్‌బాబు చేయిచేసుకోవడం

వివరాలు 2లో..

తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారింది. ఇదే అదనుగా మరోమారు సెంటిమెంట్ రగిలించే పనిలో నిమగ్నమైంది బీఆర్ఎస్. తమ హయాంలో నెలకొల్పిన విగ్రహాలను మార్చొద్దని కారు పార్టీ పట్టుబట్టుతోంది. సెంటిమెంట్ రగిలించేందుకు ఊరూరా పాలాభిషేకాలకు పిలుపుని చ్చింది. తెలంగాణ భవన్‌లో జరిగిన కార్యక్రమంలో కేసీఆర్ తనయ, ఎమ్మెల్సీ కవిత స్వయంగా పాల్గొన్నారు.



# తల్లి మీదే లొల్లి

## విగ్రహం చుట్టూ రాజకీయం

### అమ్మను తలపిస్తోందంటున్న కాంగ్రెస్

- కాంగ్రెస్ తల్లి విగ్రహమంటున్న బీఆర్ఎస్
- అభయ హస్తమేంటి.. బతుకమ్మ ఏది అంటున్న బీజేపీ
- పాలాభిషేకాల పేరుతో మరోసారి సెంటిమెంట్ రగిలించే యత్నంలో గులాబీ పార్టీ
- గెజిట్ రిలీజ్ చేశాం.. వక్రీకరిస్తే కఠిన చర్యలన్న సర్కారు



వివరాలు 2లో..



# భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం

## సీఎం రేవంత్ ఎమోషనల్ ట్వీట్

:రాష్ట్ర సచివాలయం లో సోమవారం తెలంగాణ తల్లి విగ్రహావిష్కర ణ ఘనంగా జరిగిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి తాజాగా ఎమోషనల్ ట్వీట్ చేశారు. 'భావో ద్వేగ క్షణం... మన తల్లి అవతరణం' అంటూ సీఎం చేసిన ట్వీట్ ఇప్పుడు సోషల్

వివరాలు 2లో..

# బీజేపీతోనే బీసీ రిజర్వేషన్లు

- బీసీ సంక్షేమ సంఘం నేత ఆర్ కృష్ణయ్య
- ఆంధ్రప్రదేశ్ నుంచి రాజ్యసభకు నామినేషన్



బీజేపీతోనే చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లు సాధ్యమని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య అన్నారు. ఇవాళ రాజ్యసభకు ఏపీ నుంచి బీజేపీ అభ్యర్థిగా ఆయన నామినేషన్ దాఖలు చేశారు. మెడలో కాషాయ కండువాతో పార్లమెంట్ ఆవరణలో కనిపించిన ఆయన.. నామినేషన్ అనంతరం మీడియాతో మాట్లాడారు..

వివరాలు 2లో..

## ఆశాలపై చేయి చేసుకున్న

# పోలీసులను డిస్మిస్ చేయాలి



- వారిపై చేయి చేసుకున్న పోలీసులను డిస్మిస్ చేయాలి: కేటీఆర్ డిమాండ్
- ఆశా వర్కర్లపై పోలీసులు చేయి చేసుకోవడంపై ఆగ్రహం
- వారికి న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్న కేటీఆర్
- ఆశా వర్కర్లపై దాడి ఘటనపై ఫిర్యాదు చేస్తామని వెల్లడి

వివరాలు 2లో..

# రాజ్యసభకు కూటమి అభ్యర్థుల నామినేషన్లు

## వీరి ఎన్నికపై 13న అధికారిక ప్రకటన

## పోటీ లేకపోవడంతో ఎన్నిక లాంఛనమే

- ఏపీలో ఖాళీ అయిన మూడు రాజ్యసభ స్థానాలు
- మొన్న కూటమి అభ్యర్థులను ప్రకటించిన సీఎం చంద్రబాబు
- నామినేషన్ వేసిన బీదా మస్తాన్ రావు, సానా సతీశ్, ఆర్.కృష్ణయ్య
- ఏకగ్రీవంగా ఎన్నిక కానున్న కూటమి అభ్యర్థులు

వివరాలు 2లో..



# వైఎస్ జగన్ తాడేపల్లి ఇంటిలో వాస్తు మార్పులు!



- రాజకీయంగా, కుటుంబ పరంగా సమస్యలకు వాస్తు దోషాలు కూడా కారణమనే భావనలో జగన్
- ఈ నేపథ్యంలోనే తాడేపల్లిలోని ఇంటి వాస్తు మార్పులకు శ్రీకారం
- ఇటీవలే నివాసానికి దక్షిణ దిశలో ఉన్న కంచె తొలగింపు
- ఇప్పుడు ఈశాన్యం వైపు కూడా మార్పులు చేయిస్తున్న మాజీ సీఎం

వివరాలు 2లో..

# లెదర్ ఇండస్ట్రీకి పూర్వ వైభవం తెస్తాం



- శాశ్వత పరిష్కార మార్గాన్ని ఆలోచిస్తం
- దీనిపై అసెంబ్లీ సెషన్‌లో మాట్లాడుతా..
- అన్ని వర్గాల ప్రజలకు సేవ చేస్త
- చెన్నూరు ఎమ్మెల్యే వివేక్‌వెంకటస్వామి

వివరాలు 2లో..

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం...


## మరింత బలపడిన అల్పపీడనం

## పశ్చిమ వాయవ్య దిశగా పయనం

## రేపు, ఎల్లుండి ఏపీలో వర్షాలు

బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం మరింత బలపడింది. నైరుతి బంగాళాఖాతాన్ని ఆనుకుని ఆగ్నేయ బంగాళాఖాతంలో ఇవాళ తీవ్ర అల్పపీడనంగా కేంద్రీకృతమైందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ (ఏపీఎస్డీఎంఏ) వెల్లడించింది. రాగల 24 గంటల్లో ఇది పశ్చిమ వాయవ్య దిశగా పయనిస్తూ...

వివరాలు 2లో..



## 'ప్రజావాణి' కార్యక్రమాన్ని

# కొనసాగిస్తాం



- ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నాయని వెల్లడి
- ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది తమ లక్ష్యమన్న భట్టివిక్రమార్క
- ప్రజల కోసమే ఉన్నామనే భావన అధికారులు కల్పించాలని సూచన

వివరాలు 2లో..



# పర్యాటక రంగంలో కొత్త పుంతలు

- మూలధన పెట్టుబడులపై భారీగా రాయితీలు
- ఎంఎస్ఎంఈలకు ఇచ్చే ఇతర ప్రోత్సాహకాలూ వర్తింపు
- కొత్త పర్యాటక విధానంపై మార్గదర్శకాలు జారీచేసిన ప్రభుత్వం

పర్యాటకరంగంలో పెద్దఎత్తున పెట్టుబడులు ఆకర్షించడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం కొత్త పర్యాటక విధానం తీసుకొచ్చింది. మంత్రివర్గం ఆమోదం పొందిన నూతన విధానంపై ప్రభుత్వం మంగళవారం

వివరాలు 2లో..

# తల్లి మీదే లొల్లి..

## విగ్రహం చుట్టూ రాజకీయం

- మొదటి పేజి తరువాయి

పాలాభిషేకం, పంచామృతాభిషేకం చేశారు. సచివాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన విగ్రహం కాంగ్రెస్ తల్లిని తలపించేలా ఉందన్నారు. ఉద్యమకారులతో ఆటలాడుకోవద్దంటూ మరో మారు తెలంగాణ సెంటిమెంట్ రగిలించే ప్రయత్నం చేశారు. ఇదిలా ఉండగా బీజేపీ కూడా తెలంగాణ తల్లి విగ్రహంపై విమర్శలు చేస్తోంది. బతుకమ్మ లేదని, ఆకుపచ్చ రంగు చీర కట్టారని అంటోంది. దీనికి తోడు కిరీటాన్ని తొలగించాల్సిన అవసరం ఏమొచ్చిందని విమర్శిస్తోంది. తెలంగాణ తల్లి విగ్రహం రాచరికపు పోకడలకు దూరంగా అమ్మను తలపించేలా తీర్చిదిద్దామని సీఎం రేవంత్ రెడ్డి అసెంబ్లీలో, విగ్రహావిష్కరణ సందర్భంగా చెప్పారు. తెలంగాణ తల్లి రూపకల్పనలో సంప్రదాయం, సంస్కృతులను పరిగణనలోకి తీసుకున్నామన్నారు. ప్రశాంత వదనంతో సంప్రదాయ కట్టూబొట్టుతో, గుండ్లు, కంటెతో చేతులెత్తి మొక్కేలా ఆ తల్లి ఆకృతిని తీర్చిదిద్దామన్నారు. ఇవాళ బీజేపీ జాతీయ ఉపాధ్యక్షురాలు డీకే అరుణ ట్విట్టర్ వేదికగా స్పందించారు. తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చాల్సిన అవసరం ఏమొచ్చిందని ప్రశ్నించారు. కిరీటాన్ని ఎందుకు పెట్టలేదని ప్రశ్నించారు. అదే విధంగా ఎరుపు రంగు చీరను ఆకు పచ్చ కలర్ కు ఎందుకు మార్చారని అన్నారు. ఆఖరుకు చేతి భంగిమను కూడా హస్తం గుర్తుకు దగ్గరగా మార్చుకున్నారని విమర్శించారు.

అయితే ఎమ్మెల్సీ కోదండరాం, సీపీఐ ఎమ్మెల్యే కూనం నేని సాంబశివరావు తెలంగాణ తల్లిని మాతృమూర్తిని ప్రతిబింబిచేలా ఉందని చెప్పారు. అధికారికంగా తెలంగాణ తల్లి విగ్రహాన్ని ప్రకటిస్తూ ప్రభుత్వం గెజిట్ రిలీజ్ చేసింది. తెలంగాణ తల్లి విగ్రహాన్ని అవమానించినా.. రూపాన్ని సోషల్ మీడియాలో వక్రీకరించిన చట్టపరంగా చర్యలుంటాయని ప్రభుత్వం పేర్కొంది. అమరవీరుల చిహ్నాం వద్ద తెలంగాణ తల్లి కాంస్య విగ్రహాన్ని గతేడాదే అప్పటి సీఎం కేసీఆర్ ఆవిష్కరించారని మాజీ మంత్రి ప్రశాంత్ రెడ్డి ట్విట్టర్ లో పోస్టు పెట్టారు. ఇదిలా ఉండగా ఇప్పటి వరకు మూడు విగ్రహాలు మారాయని, ఇది నాలుగో విగ్రహమని తెలంగాణ వాదులు అంటున్నారు. ఏది ఏమైనా తెలంగాణ తల్లి విగ్రహం ఇప్పుడు హాట్ టాపిక్ గా మారింది.

# రాజ్యసభకు కూటమి అభ్యర్థుల నామినేషన్లు

రాష్ట్రంలో ఖాళీ అయిన మూడు రాజ్యసభకు స్థానాలకు జరుగుతున్న ఉప ఎన్నికల్లో ఎన్డీయే అభ్యర్థులుగా తెదేపా తరఫున బీద మస్తాన్‌రావు, సాన సతీష్, భాజపా నుంచి ఆర్.కృష్ణయ్య మంగళవారం నామినేషన్లు దాఖలు చేశారు. అసెంబ్లీలో రిటర్నింగ్ అధికారి వనితారాణికి వారు నామినేషన్లను సమర్పించారు. ముగ్గురూ రెండు సెట్ల చొప్పున నామినేషన్లను దాఖలు చేశారు. వీరిలో సతీష్, మస్తాన్‌రావులకు డమ్మీ అభ్యర్థులుగా సాన నాగజ్యోతి, బీద రవిచంద్ర చెరో నామినేషన్ దాఖలు చేశారు. మూడు స్థానాలనూ కూటమి ఏకగ్రీవంగా కైవసం చేసుకోనుంది. ఈ నెల 13 వరకు నామినేషన్ల ఉపసంహరణకు గడువు ఉన్నందున ఆ తర్వాత వీరి ఎన్నికను అధికారికంగా ప్రకటించనున్నారు. నామినేషన్ల సమర్పణ తర్వాత అభ్యర్థులు, నేతలు అసెంబ్లీ ఆవరణలో విలేకర్లతో మాట్లాడారు.

తెదేపా బలహీనవర్గాల పార్టీ: మంత్రి అచ్చెన్నాయుడు

'తెదేపా అంటేనే బలహీనవర్గాల పార్టీ. ఇప్పుడు రాజ్యసభలో మూడు స్థానాలకు గాను రెండు బీసీలకే దక్కాయి. 42 ఏళ్ల తెదేపా చరిత్రలో తొలిసారి రాజ్యసభలో సభ్యులు లేకపోయారనే బాధ, ఆవేదన ఉండేది, ఇప్పుడు అది తీరిపోయింది'.

**సొంతింటికి దూరమయ్యా: మస్తాన్‌రావు**

'42 ఏళ్ల తెదేపాలో మధ్యలో రెండున్నరేళ్లు మాత్రమే అనివార్య కారణాల వల్ల పార్టీ వీడాల్సి వచ్చింది. తెదేపా నా సొంతిల్లు, ఈ ఇంటికి ఆ సమయం దూరమైనందుకు చింతిస్తున్నా. ఇప్పుడు తిరిగివచ్చా. రాష్ట్రాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి చంద్రబాబు చేస్తున్న కృషికి మావంతు తోడ్పాటు అందిస్తాం.'

**పార్టీలే నన్ను ఆహ్వానించాయి: కృష్ణయ్య**

'నేను పార్టీలు మారలేదు. బీసీల కోసం ఉద్యమాలు చేసుకుంటున్నా. గతంలో చంద్రబాబు నన్ను పిలిచి రాజకీయాల్లోకి రా, తెదేపా తరఫున తెలంగాణ ముఖ్యమంత్రి అభ్యర్థిగా ప్రకటిస్తామని చెప్పారు. ఎల్బీ నగర్‌లో పోటీచేసి ఎమ్మెల్యేగా గెలిచా, అధికారంలోకి రాకపోవడం వల్ల ఆగిపోయింది. తర్వాత జగన్ వైకాపాలోకి పిలిచి రాజ్యసభ సీటిచ్చారు. అయితే అక్కడ రెండేళ్లు ఉన్నా.. పార్లమెంటులో నాకు మాట్లాడే అవకాశం దక్కలేదు. అందుకే రాజీనామా చేశా. ఇప్పుడు భాజపా ఆహ్వానించింది. 1970 నుంచి 1980 వరకు నేను ఆరెస్సెస్‌లో ఉన్నా.'

**ఒక స్వతంత్ర అభ్యర్థి నామినేషన్**

డాక్టర్ కె.పద్మరాజన్ అనే వ్యక్తి స్వతంత్ర అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. అయితే ప్రతిపాదకులు ఎవరూ లేకపోవడంతో ఈ నామినేషన్ తిరస్కరణకు గురయ్యే అవకాశం ఉందని అసెంబ్లీ అధికారులు తెలిపారు.

**సీఎంతో అభ్యర్థుల భేటీ**

రాజ్యసభకు నామినేషన్ వేసిన తెదేపా అభ్యర్థులు బీద మస్తాన్‌రావు, సతీష్‌బాబు, భాజపా అభ్యర్థి ఆర్.కృష్ణయ్య సీఎం చంద్రబాబును సచివాలయంలో మర్యాదపూర్వకంగా కలిశారు. నామినేషన్ వేసిన అనంతరం ఆయనతో మంగళవారం భేటీ అయ్యారు.

# మోహన్‌బాబు ఇంటి వద్ద హైడ్రామా

- మొదటి పేజి తరువాయి

వివాదాస్పదంగా మారింది. ఇంటి దగ్గర ఘర్షణ అనంతరం మోహన్‌బాబు స్వల్ప అస్వస్థతకు గురికావడంతో ఆయన్ను మంచు విష్ణు నగరంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు.

**చర్చలు విఫలం!**

కుటుంబ వివాదం నేపథ్యంలో విదేశాల్లో ఉన్న విష్ణు మంగళవారం ఉదయం హైదరాబాద్‌కు తిరిగివచ్చారు. మోహన్‌బాబు శంషాబాద్ విమానాశ్రయానికి వెళ్లి ఆయనను జల్‌పల్లిలోని నివాసానికి తీసుకొచ్చారు. అప్పటికి మనోజ్ అక్కడే ఉన్నారు. వివాదానికి తెరదించేందుకు మోహన్‌బాబు, ఆయన పెద్ద కుమారుడు విష్ణు, మరికొందరు సన్నిహితుల సమక్షంలో మనోజ్‌తో చర్చలు జరిగాయి. అయితే మనోజ్, తన భార్యతో కలిసి మధ్యలోనే బయటకు వచ్చేశారు. విష్ణు తరఫు బౌన్సర్లు మనోజ్ బౌన్సర్లను బలవంతంగా ఇంటి నుంచి బయటకు పంపించారు. ఆ సమయంలో గేటు దగ్గర కొద్దిసేపు ఘర్షణ వాతావరణం నెలకొంది. అనంతరం తనకు ప్రాణహాని ఉందని, భద్రత కల్పించాలని సాయంత్రం ఇంటెలిజెన్స్ డీజీ శివధర్‌రెడ్డి, శాంతిభద్రతల అదనపు డీజీ మహేశ్ భగవత్‌లకు మనోజ్ ఫిర్యాదు చేశారు.

**బౌన్సర్లు దాడి చేశారన్న మనోజ్**

పోలీసు అధికారులకు ఫిర్యాదు చేసిన తర్వాత రాత్రి 7.30 గంటల సమయంలో జల్‌పల్లిలోని నివాసానికి మనోజ్ తిరిగి చేరుకున్నారు. భద్రతా సిబ్బంది గేట్లు తెరవకపోవడంతో.. తన సిబ్బందితో కలిసి గేటును గట్టిగా నెట్టి లోపలికి వెళ్లారు. ఆ తర్వాత కొద్దిసేపటికి చిరిగిన చొక్కాతో బయటకు వచ్చారు. బౌన్సర్లు తనపై దాడి చేశారంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మోహన్‌బాబుతో పాటు వచ్చిన బౌన్సర్లు, సహాయకులు.. గేటు లోపల ఉన్న మీడియా ప్రతినిధులను బయటకు తోసేయడంతో పాటు కర్రలతో దాడిచేశారు. ఓ ఛానల్ ప్రతినిధి చేతిలో నుంచి మోహన్‌బాబు మైకు లాక్కుని ముఖంపై కొట్టారు. బౌన్సర్లు నెట్టేయడంతో ఓ ఛానల్ కెమెరామన్ కింద పడ్డాడు. ఈ సంఘటన జరిగినప్పుడు మహేశ్వరం ఏసీపీ లక్ష్మీకాంతరెడ్డి, ఇన్‌స్పెక్టర్ గురువారెడ్డి అక్కడే ఉన్నారు. దాడిని నిరసిస్తూ మంగళవారం రాత్రి మీడియా ప్రతినిధులు ధర్నాకు దిగారు. మోహన్‌బాబుపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.

**భార్యాపిల్లల రక్షణ కోసమే: మనోజ్**

'ఆస్తి కోసం పోరాడటం లేదు. ఇది ఆత్మగౌరవం కోసం.. నా భార్యాపిల్లల రక్షణకు సంబంధించి' అని మనోజ్ అన్నారు. మంగళవారం సాయంత్రం, రాత్రి గొడవ అనంతరం జల్‌పల్లి నివాసం వద్ద మీడియాతో మాట్లాడారు. 'నా తరఫు వారిని కానిస్టేబుళ్లు బెదరగొట్టి ఇంటి నుంచి బయటకు పంపించారు. ఇతరుల అంగరక్షకులను లోపలికి పంపించారు. నా కుమార్తె దగ్గరికి వెళ్లకుండా పోలీసులు, ఏసీపీ దగ్గరుండి నాపై దాడి చేయిస్తున్నారు' అని ఆరోపించారు. మరోవైపు మనోజ్ సామాజిక మాధ్యమాల్లో ఓ లేఖ విడుదల చేశారు. 'మా నాన్న నన్ను పట్టించుకోకపోగా... నాపైనా, నా భార్య మౌనికపైనా నిరాధారమైన ఆరోపణలు చేస్తున్నారు. నేనెప్పుడూ కుటుంబ ఆస్తుల్ని అడగలేదు. వ్యక్తిగత ప్రతిభ ఆధారంగానే జీవితాన్ని నిర్మించుకుని నా పిల్లల్ని పెంచుతున్నందుకు గర్వంగా ఉంది. ఈ వివాదంలోకి నా ఏడు నెలల కుమార్తెను సైతం లాగడం అమానవీయం. కుటుంబం కోసం ఎన్నో త్యాగాలు చేసిన నాకు న్యాయం జరగకపోగా, పరువు నష్టం, వేధింపులకు గురయ్యాను. కుటుంబ వనరుల్ని విష్ణు దుర్వినియోగం చేశారు. కుటుంబం పేరును స్వలాభం కోసం వాడుకున్నారు. ఇంట్లో ఉన్న సీసీ టీవీ ఫుటేజీలు ఏమయ్యాయో అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరపాలి' అని లేఖలో మనోజ్ పేర్కొన్నారు.

**చిన్న తగాదా.. మేమే పరిష్కరించుకుంటాం: మోహన్‌బాబు**

ఏ ఇంట్లో అయినా అన్నదమ్ముల మధ్య గొడవలు సహజమేనని, తమ ఇంట్లో చిన్న తగాదాను తామే పరిష్కరించుకుంటామని మోహన్‌బాబు వ్యాఖ్యానించారు. జల్‌పల్లి నివాసం దగ్గర మీడియా ప్రతినిధులతో ఆయన మాట్లాడారు. ఘర్షణ అనంతరం మనోజ్‌ను ఉద్దేశించి ఆడియో సందేశం విడుదల చేశారు. 'ఏది అడిగినా ఇచ్చా. నీకే ఎక్కువ ఖర్చు పెట్టి చదివించే ప్రయత్నం చేశా. అయినా గుండెలమీద తన్నావు. నాకు అపకీర్తి తీసుకొచ్చావు. నీ భార్య మాటలు విని తాగుడుకు అలవాటుపడిపోయావు. నువ్వు, నీ భార్య మారాలనే బయట ఉండమని చెప్పా. నీకు ఇంట్లో అడుగుపెట్టడానికి అధికారం లేదు. ఇది నా కష్టార్జితం. నేను పిలిస్తేనే ఇంట్లోకి రావాలి. ఆస్తులు ముగ్గురికీ సమానంగా రాయాలా లేక ఎవరికైనా దానధర్మాలు చేస్తానా అనేది నాకు సంబంధించిన విషయం. నీ వల్ల మీ అమ్మ ఆసుపత్రిలో చేరింది" అని పేర్కొన్నారు. తానూ, మనోజ్ కొన్ని కారణాల వల్ల ఘర్షణ పడ్డాం తప్ప.. తనను మనోజ్ తాకలేదన్నారు. అంతకుముందు శంషాబాద్ విమానాశ్రయంలో విష్ణును విలేకరులు ప్రశ్నించగా.. 'ఇది మా కుటుంబ అంతర్గత సమస్య. సామరస్యంగా పరిష్కరించుకుంటాం' అని పేర్కొన్నారు.

**మోహన్‌బాబు, విష్ణు, మనోజ్‌లకు రాచకొండ సీపీ నోటీసులు**

మంచు మోహన్‌బాబు, విష్ణు, మనోజ్‌లు ముగ్గురూ బుధవారం ఉదయం 10.30 గంటలకు తనముందు వ్యక్తిగతంగా విచారణకు హాజరవ్వాలని రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్‌బాబు ఆదేశించారు. ముగ్గురికి వేర్వేరుగా నోటీసులు జారీ చేశారు. పహాడీ షరీఫ్‌లో నమోదైన కేసుల్లో పాత్ర ఉన్నందున కోర్టుకు హాజరవ్వాలని, ఏడాదిపాటు సత్ప్రవర్తనతో ఉంటానంటూ రూ.లక్ష పూచీకత్తుతో బాండు ఎందుకివ్వకూడదో సమాధానం ఇవ్వాలని సూచించారు. కాగా, మోహన్‌బాబు పేరుతో ఉన్న రెండు లైసెన్సుడ్ తుపాకీలను స్వాధీనం చేసుకోవాలని పోలీసు ఉన్నతాధికారులు ఆదేశించారు. మనోజ్, ఆయన భార్య మౌనిక నుంచి ప్రాణహాని ఉందంటూ మోహన్‌బాబు సోమవారం ఇచ్చిన ఫిర్యాదుపై పహాడీషరీఫ్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏ1గా మనోజ్, ఏ2గా ఆయన భార్య మౌనిక పేరును ఎఫ్‌ఐఆర్‌లో చేర్చారు. బలవంతంగా ఇంట్లోకి ప్రవేశించడం, హాని కలిగించే ఉద్దేశంతో బెదిరింపులకు దిగడం తదితర సెక్షన్ల కింద కేసు నమోదైంది.

# పర్యాటక రంగంలో కొత్త పుంతలు

- మొదటి పేజి తరువాయి

జీఓ విడుదల చేసింది. పారిశ్రామిక హోదా కల్పించడంతోపాటు ఎంఎస్ఎంఈలకు ఇచ్చే రాయితీలను పర్యాటక రంగానికీ ప్రభుత్వం వర్తింపజేసింది. పీపీపీ విధానంలో రాష్ట్రంలోని తీర ప్రాంతాన్ని, ఇతర ఆధ్యాత్మిక, సందర్శనీయ ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేసేందుకు ప్రణాళికలు రూపొందించి పెట్టుబడులు ఆహ్వానించింది.

ఇతర రాయితీలిలా..

స్టాంపు డ్యూటీ, భూముల బదిలీపై చెల్లించాల్సిన సుంకం పూర్తిగా మినహాయింపు

భూములు/భవనాలు/షెడ్లు లీజు కోసం చేసే రిజిస్ట్రేషన్లపై స్టాంపు డ్యూటీ మినహాయింపు. తనఖా, తాకట్టుపై చేసే ఖర్చు తిరిగి చెల్లింపు. ఇది అన్ని కేటగిరీలకూ వర్తిస్తుంది.

భూముల బదలాయింపునకు రెవెన్యూ, పట్టణ స్థానిక సంస్థలకు చెల్లించాల్సిన రుసుములు పూర్తిగా మినహాయింపు

పర్యాటక ప్రాజెక్టులకు పారిశ్రామిక విద్యుత్తు టారిఫ్ వర్తింపు

ప్రాజెక్టు ప్రారంభించిన తేదీ నుంచి ఐదేళ్లపాటు విద్యుత్తు సుంకం మినహాయింపు

క్వాలిటీ సర్టిఫికేషన్‌పై జాతీయస్థాయి వరకు రూ.2 లక్షలు, అంతర్జాతీయ స్థాయి సర్టిఫికేషన్‌పై రూ.10 లక్షల వరకు రాయితీ వర్తింపు. రూ.51 కోట్లు, ఆపైన పెట్టుబడులకు రాయితీ వర్తించదు.

ఏడేళ్లపాటు జీఎస్టీ పూర్తిగా మినహాయింపు (గరిష్ఠంగా మూలధన పెట్టుబడి కింద చేసే ఖర్చుకు సమానంగా మినహాయింపు)

భారీ, మెగా, అల్ట్రా మెగా ప్రాజెక్టుల పెట్టుబడుల ఆధారంగా 7 నుంచి 15 ఏళ్లపాటు జీఎస్టీ మినహాయింపు ఇచ్చే అంశంపై ప్రభుత్వం అప్పటికప్పుడు నిర్ణయం తీసుకుంటుంది. (గరిష్ఠంగా మూలధన పెట్టుబడి కింద చేసే ఖర్చుకు సమానంగా మినహాయింపు)

కోటి పెట్టుబడికి ఒక వ్యక్తికి ఉపాధి కల్పించే నిష్పత్తి ఆధారంగా అదనపు ప్రోత్సాహకం. ఏ కేటగిరీకి ఎంత ప్రోత్సాహకం ఇవ్వాలనేదానిపై ప్రభుత్వం తదుపరి నిర్ణయం తీసుకోనుంది.

# బీజేపీతోనే బీసీ రిజర్వేషన్లు

- మొదటి పేజి తరువాయి

తాను చట్టసభల్లో బీసీ రిజర్వేషన్లపై పోరాటం చేస్తానని.. బీసీలకు రిజర్వేషన్లు కల్పించడం ప్రస్తుత పరిస్థితుల్లో బీజేపీ తోనే సాధ్యమని చెప్పుకొచ్చారు. తాను బీసీల కోసం చేస్తున్న సేవలను గుర్తించి బీజేపీ తనకు రాజ్యసభ ఎంపీగా అవకాశం కల్పించిందని, తనకు టికెట్ ఇచ్చిన ప్రధానమంత్రి మోదీకి ధన్యవాదాలు తెలుపుతున్నట్టు కృష్ణయ్య వెల్లడించారు.

## భావోద్వేగ క్షణం... మన తల్లి అవతరణం

మీడియాలో హల్‌చల్ చేస్తోం ది. "భావోద్వేగ క్షణం... మన తల్లి అవతర ణం. నాలుగు కోట్ల బిడ్డలం... తీర్చుకున్న రుణం. తల్లీ తెలంగాణమా... నిలువెత్తు నీ రూపం... సదా మాకు స్ఫూర్తిదాయకం" అని సీఎం రేవంత్ ట్వీట్ చేశారు. దీనికి నిన్నటి తెలంగాణ తల్లి విగ్రహావిష్కరణ సమయంలో తీసిన వీడియోను ఆయన జోడించారు.

# ఆశాలపై చేయి చేసుకున్న పోలీసులను డిస్మిస్ చేయాలి

ఆశా వర్కర్లపై చేయి చేసుకున్న పోలీసులను డిస్మిస్ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ డిమాండ్ చేశారు. ఆశా వర్కర్ల తరఫున తాము ప్రభుత్వాన్ని డిమాం డ్ చేస్తున్నామన్నారు. వారికి పూర్తిస్థాయిలో న్యాయం జరిగే వరకు అండగా ఉంటామన్నారు. పోలీసుల దాడిలో గాయపడిన ఆశా వర్కర్లను ఉస్మానియా ఆసుపత్రిలో ఆయన పరామర్శించారు. అనంతరం మీడియాతో మాట్లాడుతూ... హామీల అమలుకు ఆశా వర్కర్లు ఆందోళన చేస్తున్నారని, కానీ నిరసన తెలుపుతున్న వారిపై పోలీసులు దాడులు చేశారని మండిపడ్డారు. కరోనా సమయంలో ప్రాణాలు కూడా లెక్కచేయకుండా ఆశా వర్కర్లు సేవలు అందించారన్నారు. వారు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను గుర్తు చేసేందుకే ఆందోళన చేపట్టారన్నారు. ఆశా వర్కర్లపై దాడి ఘటనకు సంబంధించి తాము మహిళా కమిషన్, మానవ హక్కుల సంఘంలో ఫిర్యాదు చేస్తామన్నారు.

కాంగ్రెస్ ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన ప్రకారం రూ.18 వేల వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ గ్రామీణ ఆరోగ్య కార్యకర్తల సంఘం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ఆందోళన ఉద్రిక్తతకు దారి తీసింది.

# వైఎస్ జగన్ తాడేపల్లి ఇంటిలో వాస్తు మార్పులు!

అసెంబ్లీ ఎన్నికల్లో ఊహించని ఓటమితో కంగుతిన్న వైసీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్ తిరిగి పార్టీ బలోపేతానికి ప్రయత్నిస్తున్నారు. ఈ క్రమంలో ఇటీవల కుటుంబ గొడవలు కూడా జగన్‌ను చికాకు

విషయం తెలిసిందే. దాంతో రాజకీయంగా, కుటుంబ పరంగా సమస్యలకు వాస్తు దోషాలు కూడా కారణమని భావిస్తున్న ఆయన తాజాగా తన తాడేపల్లి ఇంటిలో వాస్తు మార్పులపై దృష్టిసారించినట్లు తెలుస్తోంది.

దీనిలో భాగంగా ఇటీవలే నివాసానికి దక్షిణ దిశలో ఉన్న కంచెను తొలగించగా.. ఇప్పుడు ఈశాన్యం వైపు కూడా మార్పులు చేయిస్తున్నట్లు సమాచారం. తూర్పు, ఈశాన్యం మూసి ఉంచడం శుభసూచకం కాదన్న పండితుల అభిప్రాయం మేరకు జగన్ తాడేపల్లి ఇంటికి వాస్తు మార్పులు చేస్తున్నట్లుగా తెలుస్తోంది

# 'ప్రజావాణి' కార్యక్రమాన్ని కొనసాగిస్తాం

ప్రజావాణిపై తెలంగాణ ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క కీలక ప్రకటన చేశారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా ప్రజావాణి కార్యక్రమాన్ని కొనసాగిస్తామని స్పష్టం చేశారు. ప్రజావాణిలో ఇచ్చిన దరఖాస్తులు పరిష్కారమవుతున్నట్లు తెలిపారు. ప్రతి పౌరుడికి నమ్మకం కలిగేలా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళుతున్నామన్నారు. ప్రజాభవన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ప్రజలకు జవాబుదారిగా ఉండాలనేది, ప్రజల అవసరాలు తీర్చాలనేది తమ ప్రభుత్వం లక్ష్యమన్నారు. ప్రజల కోసమే ఉన్నామనే భావనను వారిలో అధికారులు కల్పించాలని సూచించారు. రాజ్యాంగ పీఠికలోని లక్ష్యాలను ప్రజలకు అందించాలని ప్రయత్నిస్తున్నామన్నారు.

# బంగాళాఖాతంలో తీవ్ర అల్పపీడనం...

- మొదటి పేజి తరువాయి

శ్రీలంక-తమిళనాడు తీరాలకు చేరువగా వస్తుందని వివరించింది.

ఈ తీవ్ర అల్పపీడనం ప్రభావంతో రేపు (డిసెంబరు 11) నెల్లూరు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో కొన్ని చోట్ల తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే అవకాశముందని... ఏలూరు, కృష్ణా, బాపట్ల, ప్రకాశం, పల్నాడు, గుంటూరు, ఎన్టీఆర్ జిల్లాల్లో అక్కడక్కడ తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని ఏపీఎస్డీఎంఏ తెలిపింది. ఎల్లుండి (డిసెంబరు 12) నెల్లూరు, తిరుపతి, చిత్తూరు, అన్నమయ్య, శ్రీ సత్యసాయి, వైఎస్సార్ జిల్లాల్లో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడే అవకాశం ఉందని... ప్రకాశం, పల్నాడు, నంద్యాల, కర్నూలు, బాపట్ల జిల్లాల్లో తేలికపాటి వర్షాలు కురిసే అవకాశం ఉందని పేర్కొంది.

# లెదర్ ఇండస్ట్రీకి పూర్వ వైభవం తెస్తాం

కోల్‌బెల్ట్: లెదర్ ఇండస్ట్రీ పూర్వ వైభవానికి తన వంతు కృషి చేస్తానని చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి అన్నారు. ఇవాళ తెలంగాణ మాదిగ చర్మకారుల ఐక్య కార్యాచరణ కమిటీ నాయకులు వివేక్ వెంకటస్వా మిని కలిశారు. ఈ మేరకు పలు సమస్యలను ఆయన దృష్టికి తీసుకువచ్చారు. లెదర్‌పరిశ్రమపై ఆధారపడుతున్న వారంతా ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వివేక్ మాట్లాడుతూ.. లెదర్‌ఇండస్ట్రీని రివైజ్‌చేసేందుకు కృషి చేస్తామన్నారు. ఇండస్ట్రీపై సమగ్ర విశ్లేషణ చేస్తామన్నారు. చెన్నై, కర్ణాటక తదితర ప్రాంతాల్లో లెదర్‌పరిశ్రమను ఏ విధంగా నిర్వహిస్తున్నారు..? ఎలాంటి పద్ధతులతో చేస్తున్నారని క్షుణ్ణంగా తెలుసుకుంటామని వారికి వివరించారు. అతిత్వరలోనే ఆయా ప్రాంతాలను సందర్శిస్తామన్నారు. లెదర్‌ఇండస్ట్రీకి శాశ్వత పరిష్కార మార్గాన్ని ఆలోచిస్తామన్నారు. ఈ విషయంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. లెదర్ ఇండస్ట్రీపై అసెంబ్లీ సెషన్‌లో కూడా మాట్లాడుతున్నట్లుగా వారి తెలిపారు. నియోజకవర్గంలోని అన్ని వర్గాల ప్రజల సంక్షేమానికి కృషి చేస్తామన్నారు. నిరంతరం అందుబాటులో ఉండి ప్రజల రుణం తీర్చుకుంటామన్నారు. లెదర్‌పరిశ్రమపై ఆధారపడ్డ ప్రజలను అన్ని విధాలుగా ఆదుకుంటామన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలో చెన్నూరు నియోజకవర్గాన్ని అన్ని రంగాల్లో మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు. అనంతరం ఎమ్మెల్యే వివేక్‌కు వినతి పత్రాన్ని అందించారు.

## బాదిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన సేవదాత పరంజ్యోతి



డిసెంబర్ 10 సీ కే న్యూస్ :చేగుంట చేగుంట మండల కేంద్రానికి చెందిన గొల్ల రామవ్వ మరణించిన విషయం తెలుసుకున్న అయిత పరజ్యోతి బాధిత కుటుంబానికి పరంజ్యోతి ఆర్థిక సాయం

చేగుంట... చేగుంట మండల కేంద్రానికి చెందిన గొల్ల రామవ్వ మరణించిన విషయం తెలుసుకున్న ప్రముఖ సంఘ సేవకులు, కాంగ్రెస్ సీనియర్ నాయకులు అయిత పరంజ్యోతి బాధిత కుటుంబాన్ని పరామర్శించి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పరంజ్యోతి తో పాటు పులమైన పెద్ద ముత్యాలు, వేణు, పులబోయిన వెంకటేష్, సోమరాజు,సామ్సంగ్, గొల్ల స్వామి,గొల్ల సాధు తదితరులు పాల్గొన్నారు.

## వి ఎం ఆర్ డి ఎ ప్రజా దర్బార్ కు విశేష స్పందన

- ఫిర్యాదులు స్వీకరించిన వీ ఎం ఆర్ డి ఏ చైర్మన్, కమిషనర్



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : వీఎంఆర్ డి ఎ చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన ఎం వి ప్రణవ్ గోపాల్ నేతృత్వం లో ప్రారంభించిన ప్రజా దర్బార్ కి విశేష స్పందన లభించింది. గత వారంలో కంటే ఎక్కువగా భాదితులు పాల్గొని తమ అర్జీలు అందజేశారు చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్, కమిషనర్ విశ్వనాథన్, అర్జీదారులతో స్వయంగా మాట్లాడి వారి సమస్యకు తెలుసు కున్నారు. అర్జీలను పరిశీలించి సంబంధిత అధికారులతో మాట్లాడి భాదితులు ఇచ్చిన అర్జీలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ప్రజా దర్బార్ కి వచ్చిన అర్జీల పరిష్కరించటంలో అలసత్వం వహించవద్దని సూచించారు. ప్రజా దర్బార్ కి 16 మంది భాదితులు పాల్గొని అర్జీలు ఇచ్చారు. వాటిలో ఇంజినీరింగ్ -2, ప్లానింగ్ -5, రెవెన్యూ -5 మిగిలినవి ఇతర విభాగాలకు చెందినవి ఉన్నాయి. ప్రజా దర్బార్ కి ఎకఉఅ జాయింట్ కమిషనర్ కె రమేష్, ఇతర విభాగ అధిపతులు భవాని శంకర్, శిల్ప, హరిప్రసాద్, శివాని, వేణుగోపాల్, పరిపాలన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీకనకమహాలక్ష్మి అమ్మవారికి పంచామృతాభిషేకం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : శ్రీ కనకమహాలక్ష్మీ అమ్మ వారి దేవస్థానంలో ప్రారంభమైన మార్గ శిరమాసోత్సవములు సందర్భంగా స అమ్మవారికి చక్రనవార్చన, లక్ష్మీహెూమం, వేదపారాయణ, సప్తశతీ పారాయణ, మహావిద్యాపారాయణ, పూర్ణాహుతి నిర్వహించారు. అనంతరం అమ్మవారికి మార్గశిరమాసం ప్రతి రోజు నిర్వహించు పంచామృ తాభిషేకం పూజలో బాగంగా ఉభయదాతలు పాల్గొన్నారు. శ్రీ కనక మహాలక్ష్మీ అమ్మవారి దేవస్థానంలో ప్రతి మంగళవారం నిర్వహించే స్వర్ణ పుష్పార్చన (అష్టదళ పద్మారాధ) 108 స్వర్ణపుష్పాలతో ప్రత్యేక ప జ ఉదయం. 7.00 గం..ల నుండి 8.00 గం..ల వరకు నిర్వహించబడును. కావున ఆసక్తి గల భక్తులు పై సదవకాశం సద్వినియోగం చేసుకోవాలని ఆలయ ఇవో కోరారు.

## వీ ఎం ఆర్ డి ఎ చైర్మన్ ప్రణవ్ గోపాలకు ఘన సత్కారం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : వి ఎం ఆర్ డి ఎ చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ జీవీఎంసీ కార్పొరేటర్లు కలిసి వీఎంఆర్ డిఎ కార్యాలయంలో ఆయన్ని ఘనంగా సత్కరించారు. చైర్మన్ గా భాద్యతలు చేపట్టిన తర్వాత మొదటి సారిగా కూటమి పార్టీలకు చెందిన జీవీఎంసీ కార్పొరేటర్లు చైర్మన్ ఛాంబర్ కి వచ్చి మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎం వి ప్రణవ్ గోపాల్ అభినందనలు తెలిపారు. టిడిపి ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, జన సేన ఫ్లోర్ లీడర్ బి.వసంత లక్ష్మి, బీజేపీ ఫ్లోర్ లీడర్ జి. కవిత లతో మిగిలిన కార్పొరేటర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా వీఎంఆర్డి చైర్మన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ నగర అభివృద్ధికి అందరి సహకారం అందించాలని కోరారు. రానున్న రోజుల్లో విశాఖ మరింత అభివృద్ధి చెందుతోందనీ, అందులో జీవీఎంసీ కార్పొరేటర్లు భాగస్వామ్యం కావాలని కోరారు.

# ఫిర్యాదులు త్వరగా పరిష్కరిస్తాం

- సీపీ శంఖబ్రత - ప్రజాసమస్యల పరిష్కార వేదికకు 103 వినతులు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నగరపోలీసుకార్యాలయంలోని పోలీస్ కాన్ఫరెన్స్ హాల్లో నిర్వహించారు. నగర పోలీసు కమిషనర్ శంఖబ్రాత బాగ్చీ వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారి నుంచి అర్జీలను స్వయంగా స్వీకరించి, పూర్వాపరాలను అడిగి తీసుకున్నారు. వారి సమస్యలపై సానుకూలంగా స్పందించి వాటిని చట్టపరిధిలో త్వరితగతిన పరిష్కరిస్తామని భరోసా కల్పించారు. ప్రతి ఫిర్యాదుపై సంబంధిత పోలీస్ స్టేషన్ల అధికారులతో మాట్లాడి చట్టపరిధిలో సత్వర చర్యలు తీసుకోవాలని, పరిష్కార వేదికలో వచ్చే ప్రతి ఫిర్యాదుపై ప్రత్యేక శ్రద్ధ వహించి వాటిని త్వరితగతిన పరిష్కారించాలన్నారు. ఈ కార్యక్రమంలో నగర సబ్ డివిజన్ ఏసీపీలు, పోలీస్ స్టేషన్ సీఐలు, ఎస్సైలు వీడియో కాన్ఫరెన్స్ నుంచి పాల్గొని ఫిర్యాదులు స్వీకరించారు. పరిష్కార వేదిక కార్యక్రమానికి 103 మంది ఫిర్యాదుదారులు వచ్చి తమ సమస్యలను పోలీసు ఉన్నతాధికారులకు అందజేశారు. పోలీసు ఉన్నతాధికారులు ఫిర్యాదులను పరిశీలించి ఫిర్యాదిదారులతో స్వయంగా మాట్లాడి, వారి సమస్యలను తెలుసుకొని, సంబంధిత పోలీసు అధికారులతో తక్షణమే వీడియో కాన్ఫరెన్స్లో మాట్లాడి, సమస్యకు సంబంధించి, చట్టపరంగా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు.

## తెలంగాణ తల్లి చిత్రపటానికి పాలాభిషేకం..

- తెలంగాణ ఆత్మ గౌరవానికి ప్రతీక తెలంగాణ తల్లి..
- గతంలో ఉన్న విగ్రహాన్ని కొనసాగించాలి..
- బిఆర్ఎస్ పార్టీ..



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10,భద్రాచలం పట్టణంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో తెలంగాణ తల్లి చిత్రపటానికి బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ కన్వీనర్ విగ్రహం తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి ప్రతికగా ఉందని అట్టి విగ్రహాన్ని కొనసాగింపు చేయాలని అన్నారు..

ఉద్యమ సమయంలో మేధావులు ఉద్యమకారులు ఎందరో నివాళులర్పించిన విగ్రహం తెలంగాణ తల్లి విగ్రహం అని అన్నారు. ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా విగ్రహాలు మార్చడం పేర్లు మార్చడం వల్ల ఉపయోగం లేదని అన్నారు.

ప్రభుత్వంలో ఉన్న పెద్దలు కూడా గతంలో ఈ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించిన సందర్భాలు అనేకం ఉన్నాయని అప్పుడు లేని ఆలోచన ఇప్పుడు ఎందుకు వచ్చిందని అన్నారు..

ప్రభుత్వం అనాలోచిత నిర్ణయాలు మానుకొని పాత విగ్రహాన్ని కొనసాగించి చేయాలని డిమాండ్ చేశారు..

ఈ కార్యక్రమంలో డి ఆర్ ఎస్ మండల పార్టీ కో కన్వీనర్ రేపాక పూర్ణచంద్రరావు సీనియర్ నాయకులు కొల్లం జయ ప్రేమ్ కుమార్. మండల పార్టీ నాయకులు బత్తుల నరసింహులు .గుంజ ఏడుకొండలు. రామకృష్ణ చిట్టిమల్ల అనిల్ .అంబటి కర కృష్ణ. యువజన నాయకులు బద్ది బాబి ప్రదీప్. రాసాల శివకుమార్ అంబటి కర్ర రవి వర్మ. సోషల్ మీడియా అధ్యక్షులు ఇమంది నాగేశ్వరరావు .మహిళా నాయకులు కావూరి సీతామహాలక్ష్మి. పూజల లక్ష్మి .సలోమి .ప్రియాంక. కల్లూరి శ్రీరాములు సోంపాక మధు. రోహిత్ పాషా. తదితరులు ఉన్నారు

## రికార్డు స్థాయిలో అప్పన్న హుండీ ఆదాయం

- 39 రోజులకు రూ.2,89,93,913
- రోజువారీ సగటున రూ .7,22,921



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : సింహాచలం శ్రీ వరాహ లక్ష్మీనరసింహస్వామి వారి హుండీ ఆదాయం లెక్కించారు. శ్రీ స్వామివారి హుండీ దేవస్థానం కార్యనిర్వాహన అధికారి వి త్రినాధరావు ఆధ్వర్యంలో లెక్కింపు చేశారు. మొత్తం 34 హుండీలు గాను 39 రోజులకు రెండు కోట్ల 89 లక్షల 93 వేల 913 రూపాయలు భక్తులు శ్రీ స్వామివారికి కానుకలుగా సమర్పించారు. బంగారం 000.126.300 గ్రాములు వెండి 015.140 గ్రాములు భక్తులు శ్రీ స్వామివారికి కానుకలుగా సమర్పించారు. దీంతోపాటు విదేశీ కరెన్సీ కూడా భక్తులు శ్రీ స్వామివారికి ఉండి లో సమర్పించారు. శ్రీ స్వామివారికి సగటున రోజుకు 7 లక్షల 22 వేల 921 రూపాయిలు ఆదాయం హుండీలలో లభించింది.

## ఈనెల 20,21, ఇల్లందులో జరగబోయే సిపిఎం జిల్లా మహాసభలనుజయప్రదం చేయండి

- సిపిఎం మండల కార్యదర్శి సత్రపల్లి సాంబశివరావు



సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 10,మణుగూరు:- ముత్యాలమునగరు గ్రామపంచాయతీ పరిధిలో ఉన్నటువంటి సంతోష్ నగర్ గ్రామ ప్రజల దగ్గరికి వెళ్లి సిపిఎం మహాసభలు జయప్రదం చేయాలని ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా సత్రపల్లి సాంబశివరావు మాట్లాడుతూ ప్రజాసమస్యలు ఎక్కడ వేసిన గొంగడి అక్కడే ఉన్నాయని అర్హత కలిగిన వారికి పింఛన్లు లేక సంతోష్ నగర్ గ్రామంలో రోడ్లు, మరుగుదొడ్లు లేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారని ఇంటింటి ప్రచారంలో ప్రజలు తమకు తెలియపరచాలని గతంలో టిఆర్ఎస్ ఇప్పుడు కాంగ్రెస్ వ్యక్తిగత ప్రయోజనాలకు తప్ప ప్రజలకు చేసేదేమీ లేదని ఇప్పటికైనా అర్హత కలిగిన వారికే ప్రభుత్వ పథకాలు చేరే విధంగా తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. జరగబోయే జిల్లా మహాసభలలో జిల్లాలో ప్రజానీకం ఎదుర్కొంటున్న సమస్యల్ని ఈ దేశ భవిష్యత్తుపై చర్చలు ఉంటాయని ప్రజా ఉద్యమాలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని వారన్నారు కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు బొల్లం రాజు, తోట పద్మ, కోంద్రు గౌరీ, పద్మ తో పాటు తదితరులు పాల్గొన్నారు

## భూ సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు ప్రభుత్వ విప్ గణబాబు



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : భూ సమస్యల పరిష్కారానికి వేదిక గా ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గణబాబు అన్నారు. గోపాలపట్నం తహసీల్దార్ సీహెచ్ వి. ఆధ్వర్యంలో గోపాలపట్నం మండలం బుచ్చిరాజుపాలెం తహసీల్దార్ కార్యాలయం వద్ద రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గణబాబు హాజరై మాట్లాడారు. గత వైకాపా ప్రభుత్వం ల్యాండ్ యాక్ట్ చట్టాన్ని ప్రవేశపెట్టి ప్రజలను ఇబ్బందులు గురిచేసింది. కూటమి ప్రభుత్వం వచ్చాక దాన్ని రద్దు చేశారన్నారు. భూ వివాదాల్లో వైకాపా నాయకులు తల దూర్చడం, మాట వినకపోతే సదరు స్థలాన్ని 22 ఏ లో ప్రవేశపెట్టి భూ యజమాని తీవ్ర ఇబ్బందులు గురి చేసే వారిని ఆరోపించారు. 59 అర్జీలు రాగా వాటిలో భూ సమస్యలు 29 వచ్చాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే రామానాయుడు, రెవెన్యూ సదస్సు స్పెషల్ ఆఫీసర్ స్టీల్ప్లాంట్ డిప్యూటీ కలెక్టర్, డీఎస్. సునీత, గోపాలపట్నం సబ్ రిజిస్ట్రార్ లక్ష్మీనారా యణ, డిప్యూటీ తహసీల్దార్ సువర్ణబాయి, ఆర్ఐ కోమలి, సర్వేయర్లు రాజ్ గోపాల్, లీలా, వీఆర్వో సుబ్రహ్మణ్యం, దేవాదాయశాఖ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖర్ బాబు, 90 వార్డ్ కార్పొరేటర్ బొమ్మిడి రమణ, 90 వ వార్డ్ అధ్యక్షులు యలమంచిలి ప్రసాద్, విశాఖ పార్లమెంట్ కమిటీ జిల్లా ఉపాధ్యక్షులు మళ్ల అప్పారావు, శరత్ చంద్రన్ బాబు, రెవిన్యూ కార్యదర్శులు, సచివాలయం రెవిన్యూ కార్యదర్శులు, పాల్గొన్నారు.

## వాహనాలకు తప్పకుండా ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్ కలిగి ఉండాలి - ఎస్ఐ రాజ్ కుమార్

సికె న్యూస్, పినపాక నియోజకవర్గ,డిసెంబర్ 10, వాహనాలకు తప్పనిసరిగా రిజిస్ట్రేషన్ ఇన్సూరెన్స్ చేయించాలని ఈ బయ్యారం ఎస్సై రాజ్ కుమార్ అన్నారు. మంగళవారం ఈ బయ్యారం క్రాస్ రోడ్ లో పోలీసుశాఖ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాల తనిఖీలు చేపట్టారు. అనంతరం ఎస్సై మాట్లాడుతూ... వాహనాల తనిఖీ సమయంలో ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన అన్ని రకాల సరియైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలని తెలిపారు. ముఖ్యంగా తల్లిదండ్రులు మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని, అత్యధిక వేగంతో వాహనాలు నడపరాదని, త్రిబుల్ రైడింగ్ చేయకూడదని ఆయన తెలిపారు. వాహనదారులు ప్రభుత్వ నిబంధనల చర్యలను ఉల్లంఘించిన చట్టపరంగా చర్యలు



తీసుకోబడునని ఆయన హెచ్చరించారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, టీఎస్పీఎస్సీ సిబ్బంది పాల్గొన్నారు.

## 15 లక్షల వ్యయంతో శాంతినగర్ కాలనీలో విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10,భద్రాచలంలోని శాంతినగర్ కాలనీ , కూనవరం రోడ్డు ఏరియాలో ఓల్టేజి సమస్యతో విద్యుత్ వినియోగదారులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో టీఎస్ ఎన్పీడీసీఎల్ అధికారులు రెండు విద్యుత్ నియంత్రికలు ఏర్పాటు చేశారు. శాంతినగర్ కాలనీలో 10 లక్షల విలువతో, కూనవరం రోడ్డులో 5 లక్షల విలువతో నియంత్రికులు ఏర్పాటు చేసి ప్రారంభించారు. భద్రాచలం డిఈ జీవన్ కుమార్, ఏడిఈ వేణు విద్యుత్ నియంత్రికలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఏఈ రాజారావు సీనియర్ లైనింగ్ ఇన్స్పెక్టర్ జగ్గయ్య , లైన్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, లైన్ మాన్ త్రినాధ్ రెడ్డి, జేఎల్ఎం జగదీష్, కాలనీవాసులు గాదే తులసీదాస్ తదితరులు పాల్గొన్నారు.

# కాలుష్య నగరంగా తీర్చి దిద్దుదాం

- మేయర్ గొలగాని హరివెంకటకుమారి



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** కాలుష్య రహిత నగరంగా విశాఖ ను తీర్చిది ద్దేందుకు ప్రజలందరూ సహకరించాలని, ప్రతి ఒక్కరు వారంలో ఒకరోజు ప్రజా రవాణాను వినియోగించాలని నగర మేయర్ గొలగాని హరి వెంకటకుమారి విశాఖ నగర ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆమె తమ క్యాంపు కార్యాలయం నుండి ఏపీఎస్ఆర్టీసీ బస్సులో జివిఎంసి ప్రధాన కార్యాలయానికి చేరుకొని అందరికీ ఆమె స్ఫూర్తినిచ్చారు. ఎకో-వైజాగ్ అభివృద్ధి నేపద్యంలో ఎకో-జీరో పొల్యూషన్ కార్యక్రమాలలో భాగంగా విశాఖ నగర పర్యావరణ పరిరక్షణకు, కాలుష్య నియంత్రణకు జివిఎంసి అనేక అవగాహనా పరమైన కార్యక్రమాలు నిత్యం చేపట్టడం జరుగుతోంద న్నారు. నగరంలో కాలుష్య నియంత్రణకు ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, పరిశ్రమల యాజమాన్యాలు, స్వచ్ఛంద సంస్థలు, నగర ప్రజలు సహకరించి వారంలో ఒక్కరోజు ప్రజా రవాణా వ్యవస్థను లేదా సైకిళ్లను ఉపయోగించడం వలన విశాఖ నగరంలో కాలుష్యాన్ని పూర్తిగా నియంత్రించవచ్చునని అందుకు అందరూ సహకరించాలని నగర మేయర్ విజ్ఞప్తి చేశారు.

## గ్రీన్ గార్డెన్ నిర్మాణానికి విష్ణుకుమార్ రాజు శంకుస్థాపన



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** సీతమ్మధార గ్రీన్ గార్డెన్ వద్ద రోడ్డుకు ఇరువైపులా నిర్వ హించనున్న జీవీఎంసీ రూ.40 లక్షల నిధులతో ఏర్పాటు చేయనున్న గ్రిల్స్ పనులు ఎమ్మెల్యే బీజేపీ ఫ్లోర్లర్ విష్ణుకుమార్ రాజు శంకుస్థాపన చేశారు. జోనల్ కమిష నర్ శివప్రసాద్, ఏఈ శ్రీనివాస్, శ్యామలదీపిక, పరశు రామరాజు, రాకేష్ ధర్మారావు శంకర్రావు రాంబాబు, బీజేపీ, జనసేన వార్డు నాయ కులందరూ పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా వేములపల్లి వాడ వాడ న వాల్ రైటింగ్




**వేములపల్లి సీకే న్యూస్ డిసెంబర్ 11 :** సిపిఐ పార్టీ శతాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రతి ఊరు ప్రతి వాడ లో (సిపిఐ) కమ్యూనిస్టు ఛాయలు కనపడే విధంగా వాల్ రైటింగ్ రాయించారు ,ఈ సందర్భంగా వేములపల్లి మండల కేంద్రంలో సిపిఐ మండల కార్యదర్శి జిల్లా యాదగిరి పలుచోట్ల వాల్ రైటింగ్ రాయించారు,ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరంతరం ప్రజల గొంతుగా వినిపించే కమ్యూనిస్టు పార్టీ ఆవిర్భవించి 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా ఈనెల 30న నల్గొండ జిల్లా కేంద్రంగా జరగనున్న భారీ బహిరంగ సభకు కమ్యూనిస్టు వాదులు కార్మిక కర్షక లు వేలాదిగా తరలిరావాలని పిలుపునిచ్చారు, ఆయన వెంట దామరచర్ల మండల కార్యదర్శి లింగ నాయక్, సిపిఐ పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి పుట్టల రాములు, నాయకులు సైదులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## విశాలాంధ్ర 23 వ పుస్తక మహెూత్సవ కార్యక్రమంలో పాల్గొన్న సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్



**సి కె న్యూస్ విశాఖ పట్నం ప్రతినిధి ( రవికు మార్ ) డిసెంబర్ 10 :** ప్రదర్శనలో అన్ని వర్గాల ప్రజల అభిరుచులకు తగిన విధంగా పుస్తకాలు లభ్యం పుస్తక ప్రదర్శన మరో ఐదు రోజులు పొడిగిపు రాష్ట్ర వ్యాప్తంగా పుస్తక ప్రదర్శనలు నిర్వహించి ప్రజల అభిరుచులకు తగ్గట్టుగా పుస్తకాలు ఒకే చోట లభ్యం అవుతున్నాయని ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ అన్నారు. ఈరోజు టర్నర్ చౌట్రీ వద్ద జరుగుతున్న విశాలాంధ్ర పుస్తక ప్రదర్శనను సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ సాహితీ వికాసానికి ఎటువంటి లాభాపేక్ష లేకుండా కృషి చేస్తున్న విశాలాంధ్ర నిర్వాహకులను అభినందించారు. ఇలాంటి ప్రదర్శనలు ఏర్పాటు చేయడం ద్వారా నగర ప్రజలు, పుస్తక ప్రియులకు ఒక మంచి వేదిక అవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఆంధ్ర విశ్వ విద్యాలయం విశ్రాంతి ఆచార్య చందు సుబ్బ రావు అరసం కార్యదర్శి ఉప్పల అప్పల రాజు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అచ్యుత రావు .సీపీఐ నాయకులు సత్యాంజనేయులు స్థానిక కార్పోర్టర్ పొడుగు కుమార్ ఆర్య వైద్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లూరు రూప జనసేన నాయకులు మద్రివేముల శ్రీనివాసు టర్నర్ చౌల్ట్రి ఇఓ లక్ష్మి ప్రసన్న నిర్వాహకులు, స్థానిక కూటమి నేతలు, కూటమి శ్రేణులు పాల్గొన్నారు.డిసెంబర్ నెల 15 వరకు పుస్తక ప్రదర్శన కొనసాగుతుంది అని తెలయపర్చారు.

## గో ఆధారిత ప్రకృతి వ్యవసాయోత్పత్తులతోనే ఆరోగ్యం ఆనందం




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** ఎరువులు, పురుగు మందులు వినియోగించకుండా కేవలం గో ఆధారిత ప్రకృతి వ్యవసాయం తోనే పండించిన వ్యవసాయోత్పత్తుల వల్ల ఆరోగ్యం, ఆనందం మన సొంతం అవుతాయని గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ సంఘం అధ్యక్షుడు వర్మ పేర్కొన్నారు. ఈ నెల 12వ తేదీ గురువారం నుంచి 15వ తేదీ ఆదివారం వరకు ఆంధ్ర విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో తమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించనున్న 5వ విశాఖ ఆర్గానిక్ మేళా 2024 వివరాలను తెలిపేందుకు ఇంజినీరింగ్ కాలేజ్ మైదానంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ విచ్చలవిడిగా రసాయనిక ఎరువులు, పురుగు మందుల వినియోగంతో విషపూరితంగా మారిన వ్యవసాయోత్పత్తుల వినియోగాన్ని తగ్గించి, గో ఆధారిత ప్రకృతి వ్యవసాయ దారులు పండించిన వ్యవసాయోత్పత్తులను వినియోగిస్తే ఆరోగ్యం, ఆనందం మన సొంతం అవుతా యన్నారు. ఈ విధంగా తాము గత నాలుగు సంవత్సరాల నుంచి నిర్వహిస్తున్న ఆర్గానిక్ మేళాలకు ప్రజల నుంచి అనూహ్య స్పందన వస్తోందని, ఆ ప్రోత్సాహంతోనే ఇప్పుడు 5వ విశాఖ ఆర్గానిక్ మేళాను ఈ నెల 12వ తేదీ నుంచి నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజినీరింగ్ కళాశాల మైదానంలో నిర్వహిస్తున్నామన్నారు. దీన్ని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రారంభిస్తా రన్నారు. మాజీ ఎమ్మెల్సీ పీవీఎన్ మాధవ్ మాట్లాడుతూ ఈ ఆర్గానిక్ మేళా మొదటి రోజున గో ఆధారిత ప్రకృతి వ్యవసాయదారుల సదస్సు జరుగుతుందన్నారు. దీనిలో ఈ వ్యవసాయం చేసే వారి సాధక బాధకాలు, వీరికి ప్రభుత్వం నుంచి వచ్చే రాయితీలు, వినియోగ దారుల మద్దతు తదితర విషయాలను కూలంకషంగా చర్చిస్తా రన్నారు. రెండో రోజు శుక్రవారం నాడు మీ ఆరోగ్యం మీ చేతుల్లో అనే కార్యక్రమం, మూడో రోజు శనివారం రోజున ఆహార ప్రాసెసింగ్ మీద, నాలుగో రోజు ఆదివారం నాడు మిద్దె తోటల కార్యక్రమం మీద సదస్సులు ఉంటాయన్నారు. సభ్యులు ఎంఎస్ఎన్. రాజు మాట్లాడుతూ ఈ సదస్సుకు వచ్చే వారికి ఆయుర్వేద వైద్య సలహాలు, సూచనలు ఇవ్వడంతో పాటుగా పలు ఉచిత వైద్య సేవలు అందిస్తా మన్నారు. గిరిజన పోడు వ్యవసాయోత్పత్తులు, సేంద్రియ విత్తనాలు, ఎరువులు తదితర ఆర్గానిక్ వస్తువులను ప్రదర్శిస్తా రన్నారు. గతంలో బెంగుళూరులో 250 స్టాళ్ళతో జరిగిన ఆర్గానిక్ మేళాను మించి ఇక్కడ ప్రస్తుతం 300 స్టాళ్లను ఏర్పాటు చెయ్యడం గర్వకారణ మన్నారు. ఈ విలేఖరుల సవవేశంలో గ్రీన్ క్లైమేట్ రత్నం, భారత్ కిసాన్ సంఘ్ నేషనల్ సెక్రటరీ జలగం కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

## జవాన్ కుమారుడి ఆశయానికి అండగా మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి



ఎస్.ఎస్.బి ట్రైనింగ్ కోసం రూ. 15 వేలు ఆర్థిక సాయం

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** జవాన్ కుమారుడి మంచి ఆశయానికి మాజీ ఎమ్మెల్యే, దక్షిణ వైసీపీ సమన్వయకర్త వాసుపల్లి గణేష్ కుమార్ బాసటగా నిలిచారు. ఆశీలమెట్ట లో గల వైసిపి కార్యాలయంలో మంగళవారం ఉదయం వాల్తేరు కాగితాల వారి వీధి కి కొండపు శ్రీనివాస్ (ఆర్మీ) లేట్. కొండపు అనురాధ దంపతుల కుమారుడు కొండపు అవినాష్ ఎస్ ఎస్ బి ట్రైనింగ్ కోసం రూ. 15 వేలు నగదును వాసుపల్లి గణేష్ కుమార్ అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ, దేశ రక్షణ లో టెర్రరిస్టులు చేతిలో వరుసగా ఐదు బుల్లెట్లు తగిలి అసువులు బారిన కొండపు శ్రీనివాసరావు కుమారుడు అవినాష్ తండ్రి ఆశయాన్ని నెరవేరుస్తూ (ఎన్.డి. ఏ) నేషనల్ డిఫెన్స్ అకాడమీ పరీక్షల్లో అర్హత సాధించాడన్నారు. దేశం కోసం ప్రాణాలు పణంగా పెట్టిన తండ్రి అడుగుజాడల్లో కొడుకు కూడా దేశ రక్షణ రంగంలో చేరుదామన్న ఆశయానికి అభినందనలు తెలుపుతున్నానన్నారు. బెంగళూరులో సర్వీస్ సెలెక్షన్ బోర్డు ( ఎస్.ఎస్.బి) శిక్షణకు అవసరమైన ఫీజును అందజేసినట్లు వెల్లడించారు. పట్టుదల కృషితో కోరుకున్న లక్ష్యాన్ని సాధిస్తున్న అవినాష్ ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. కష్టపడి చదివిస్తున్న తల్లిదండ్రుల నమ్మకాన్ని నేటి యువత

మంచి లక్ష్యం ద్వారా ఉన్నత శిఖరాలు అధిరోహించాలన్నారు. దేశ రక్షణలో ఆర్మీ, నేవి జవాన్లు అందిస్తున్న సేవలు అమూల్యం అని కొనియాడారు. జవాన్లు కుటుంబాలకు అందరూ చేయూత ఇవ్వాల్సిన అవసరం వుందని, ముఖ్యంగా ప్రభుత్వం ముందుకు వచ్చి ఆదుకోవాలి అని ఆయన సూచించారు.

## విద్యతోనే యువతకు అపార ఉపాధి అవకాశాలు

ఘనంగా ఈవెన్ గ్లోబ్ సెంటర్ ప్రారంభం

విదేశాలలో ఉన్నత విద్యకు ఉచిత సదుపాయం గంట్ల

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** ఉన్నత విద్యతో యువతకు అపారమైన ఉపాధి అవకాశాలు లభిస్తాయని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి మాజీ సభ్యులు, విశాఖపట్నం అంతర్జాతీయ విమానాశ్రయము సలహా మండలి సభ్యులు,జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు అన్నారు. ఈ మేరకు మంగళవారం ద్వారకా నగర్ లోని రెండో లైన్లో ఈవెన్ గ్లోబ్ నూతన సెంటర్ ను శ్రీనుబాబు ముఖ్య అతిథి గా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా గంట్ల శ్రీను బాబు మాట్లాడుతూ ప్రభుత్వాలపై ఆధారపడకుండా యువత సొంతంగా. ఉపాధి అవకాశాలు మెరుగుపరచుకోవడం అభినందనీయమన్నారు. ఈవెన్ గ్లోబ్ సెంటర్ కి ఇప్పటికే పేరు ప్రతిష్టలు ఉన్నాయని భవిష్యత్తులో ఇది మరింతగా సేవలందించాలని శ్రీను బాబు ఆకాంక్షించారు. ఈవెన్ గ్లోబ్ మేనేజింగ్ డైరెక్టర్ చిక్కాల యశ్వంత్ మాట్లాడుతూ తమ సంస్థకు ఇప్పటికే హైదరాబాద్, విజయవాడ తో పాటు విదేశాల్లో కూడా పలు బ్రాంచ్ లు ఉన్నాయన్నారు. ప్రధానంగా అమెరికా యూకే, ఆస్ట్రేలియా,కెనడా, యూరప్ దేశాల్లో తమ సంస్థకు 11000 యూనివర్సిటీలతో (టైఅప్) భాగస్వామ్యం కలిగి ఉన్నామన్నారు. దీనివల్ల విదేశాల్లో విద్యనభ్య సించాలని భావించిన విద్యార్థులకు

వారు కోరుకున్న కళాశాల లో ప్రవేశము, రుణం మంజూరు, వీసా ప్రాసెస్ లు అన్నీ ఉచితంగానే సేవలందిస్తామన్నారు. ఆయా దేశాల్లో కూడా తమకు బ్రాంచ్ లు ఉన్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మిస్టర్ ఇండియా విన్నర్ మోడల్. లియాన్. తులసి కార్తీక్ పలువురు యువత పాల్గొన్నారు.



## పార్టీ శతజయంతి ఉత్సవాలన ఘనంగా నిర్వహించాలి

- బి. అయోధ్య చారి
- (సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు)



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 10,** పార్టీ శత జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని, సిపిఐ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి అయోధ్య అన్నారు. సోమవారం నాడు ఆదర్శ్ నగర్, మెదరబస్తి, బాపూజీనగర్ గ్రామంలో ప్రసాద్, వెంకటేశ్వర్లు, ఆధ్యక్షత వహించగా ముఖ్యఅతిథిగా బి అయోధ్య చారి జరిగిన సమావేశంలో మాట్లాడుతూ... మున్సిపాలిటీ కావడం వలన వందరోజుల పని లేక మహిళలు, గ్రామ ప్రజలు సుదూర ప్రాంతాలకు వెళ్లి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితిలో అధ్వానంగా ఉన్నాయని సైడ్ కాలలు తీయడం లేదని రోడ్ల వెంట చెత్తాచెదారం పేరుకుపోయిందని బ్లీచింగ్ పౌడర్ చల్లే పరిస్థితి లేదని వీధి దీపాలు లేక అనేక ఇబ్బందులు పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మున్సిపాలిటీలోని కొన్ని గ్రామాలను పంచాయతీగా చేయాలని మేము కూడా కోరుతున్నామన్నారు. మున్సిపాలిటీ ప్రజల బాధలను పట్టించుకునే పరిస్థితి లేదని, కేవలం బండారి గూడెంసెంటర్ వరకే పరిమితం అవుతున్నారని వారు అన్నారు.పార్టీ అధికారంలో ఉన్నా లేకున్నా పేద ప్రజల పక్షాన సిపిఐ పార్టీ నిరంతరం పని చేస్తుందని దీనిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందన్నారు. మున్సిపాలిటీ గ్రామాల్లో పరిస్థితి అధ్వానంగా ఉందని , . సంబంధిత మునిసిపల్ శాఖ కనీసం కాలువలు శుభ్రం చేసే పరిస్థితి లేదని, సైడ్ కాలవలు కడితే నీరు ఆగకుండా వెళ్ళిపోతుందన్నారు. మున్సిపాలిటీ అక్కడక్కడ పోయినటువంటి వీధిలైట్లు వెంటనే ఏర్పాటు చేయాలని వారు డిమాండ్ చేశారు. మన పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అయిన సందర్భంగా వాడవాడల పార్టీ శతజయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మహిళా సమైక్య జిల్లా కార్యదర్శి మున్న లక్ష్మీకుమారి, సిపిఐ పినపాక నియోజకవర్గం కార్యదర్శి సరెడ్డి పుల్లారెడ్డి,, పట్టణ కార్యదర్శి దుర్గాల సుధాకర్, ఏఐటియుసి గౌరవ అధ్యక్షులు తోట రమేష్, జక్కుల రాజబాబు, ఏఐటీయూసీ మండల కోశాధికారి కొత్తపల్లి సీతారాములు,కన్నె బోయిన ప్రసాద్, బాసి పోగు వెంకటేశ్వర్లు, మాజీ ఎంపీటీసీ సుణావత్ మంగమ్మ అలివేలు తదితరులు పాల్గొన్నారు.అనంతరం సిపిఐ 3 నూతన గ్రామ కమిటీ ఎన్నిక నిర్వహించారు

## పవర్ ప్లాంట్ ప్రారంభోత్సవానికి ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను పిలువకపోవడం బీసీలను అవమానించడమే



**మిర్యాలగూడ సీకే న్యూస్ డిసెంబర్ 10:** డిసెంబర్ 7వ తారీఖున దామచర్ల మండలం వీర్లపాలెం లోని థర్మల్ పవర్ ప్లాంట్ ప్రారంభానికి ఖమ్మం నల్గొండ వరంగల్ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ను పిలవకపోవడం సరైనది కాదని ఇది ముమ్మాటికీ నల్లగొండ జిల్లాలో ఆధిపత్యం చెలాయిస్తున్న రెడ్డి సామాజిక వర్గ మంత్రులు ఎమ్మెల్యేలు బీసీలను అవమానించడమేనని బీసీ విద్యార్థి సంఘం మిర్యాలగూడ నియోజకవర్గ అధ్యక్షులు కొర్ర పీడిత సురేష్ యాదవ్ అన్నారు. మంగళవారం పట్టణ కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ బీసీలను అణగదొక్కే ధోరణి జిల్లా మంత్రులు ఎమ్మెల్యేలు అవలంబిస్తున్నారని గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం ఇదేవిధంగా వ్యవహరిస్తే బీసీలు తగిన బుద్ధి చెప్పారని అన్నారు.బిఆర్ఎస్ పార్టీకి చెందిన ఎమ్మెల్సీ కోటిరెడ్డిని పిలవడం. బీసీలు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేస్తే కనీసం బీసీ ఎమ్మెల్సీ మల్లన్న పిలవకపోవడం దురదృష్టకరమని బీసీలను విస్మరిస్తే పతనం తప్పదన్నారు.ఈ కార్యక్రమంలో రాము శ్రీకాంత్ నాగేందర్ రాజు తదితరులు పాల్గొన్నారు

## పాఠశాల దశలోనే విద్యార్థులు శాస్త్రీయ దృక్పథంతో ఆలోచించేలా తర్ఫీదును ఇవ్వాలి.నిట్ వరంగల్ నీట్ వరంగల్ విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి



**సీకే న్యూస్ డిసెంబర్ 10 హనుమకొండ జిల్లా ధర్మసాగర్ మండలం ప్రతినిధి కమలాకర్** జిల్లా పరిషత్ బాలురు ఉన్నత పాఠశాలలో జరిగిన ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయుల కాంప్లెక్స్ సమావేశంలో ఇన్చార్జి ధర్మ ప్రకాష్ అధ్యక్షతన ఉపాధ్యాయుల వినియోగం కోసం ఎక్స్టెన్షన్ లెక్చర్ నిర్వహించారు . విశ్రాంత ఆచార్యులు లక్ష్మారెడ్డి పాఠశాల విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథం పెంపొందించడం అను అంశాల కీలకపాన్యాసం చేస్తూ , శాస్త్ర దృక్పథం అనేది విమర్శనాత్మక ఆలోచన, సమస్య పరిష్కారం ప్రోత్సహించే మనస్తత్వం.నేటి వేగవంతమైన సాంకేతిక ప్రపంచంలో విద్యార్థులు శాస్త్రీయంగా ఆలోచించేలా ఉపాధ్యాయులు తరఫున ఇవ్వాలని అన్నారు.సమావేశ పరిశీలకులు ధర్మసాగర్ మండల విద్యాధికారి డాక్టర్ రామ్ దాన్ మాట్లాడుతూ, పాఠశాల స్థాయి నుండి విద్యార్థులు శాస్త్రీయ దృక్పథం అలవర్చుకుంటే నిత్యజీవితంలో వారికి వచ్చే సంక్లిష్ట సమస్యల కు సృజనాత్మక పరిష్కారాలు చూపగలిగి తమ భవిష్యత్తు జీవితాన్ని మెరుగ్గా ఉండేలా పునాదులు వేసుకుంటారు అన్నారు.ధర్మసాగర్ మండలంలోని వివిధ పాఠశాలల నుండి 38 మంది ఉపాధ్యాయులు పాల్గొన్న ఈ సమావేశంలో ఉపాధ్యాయులు శ్యాంసుందర్, రవీందర్ ,యమున శ్రీ మూడు నాలుగు తరగతిల విద్యార్థులకు తెలుగు ,ఆంగ్లం ,గణిత మోడల్ లెసన్స్ బోధించారు .ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఆంజనేయులు, వాలియా తదితరులు పాల్గొన్నారు.

## పాత పాల్వంచ లోని చింతలచెర్వు నుండి యాసంగి పంటకు నీరు విడుదల చేయాలి.

● రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10, పాత పాల్వంచ లోని చింతలచెర్వు క్రింద పంటలు పండిస్తున్న ఆయకట్టు రైతులకు యాసంగి పంటకు నీరు విడుదల చేయాలనీ రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డి సి ఎం ఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అధికారులను కోరారు. మంగళవారం చింతల చెర్వు కట్ట వద్ద జరిగిన ఆయకట్టు రైతుల సమావేశంలో కొత్వాల పాల్గొన్నారు.

ఈ సందర్భంగా కొత్వాల ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ తో ఫోన్లో మాట్లాడారు. యాసంగి పంటకు నీటిని విడుదల చేయాలనీ కోరారు. స్పందించిన ఇరిగేషన్ ఈ ఈ అర్జున్ పంటకు నీరివ్వడానికి ఎలాంటి అభ్యంతరం లేదని, రైతులు యాసంగి పంటను వేసుకోవచ్చని అన్నారు.

ఈ సందర్భంగా కొత్వాలకు, అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు నాయకులు కాల్వ ప్రకాశరావు, వనమా సత్య నారాయణ, ధర్మరాజుల వెంకటేశ్వర్లు, లోగాని సురేష్, బొడ్డు రాములు, యాదయ్య, నర్సింహారావు, పిడుగు వెంకన్న, వెంకట్రావు, దామెర్ల వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి కందుల ఆర్థిక సాయం



సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : అనారోగ్యంతో మృతి చెందిన అల్లిపురం నెరేళ్ల కోనేరు ప్రాంతానికి చెందిన అలబోయిన రామచంద్రరావు కుటుంబానికి విశాఖ దక్షిణ నియోజకవర్గ జనసేన నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ కందుల నాగరాజు ఆర్థిక సహాయాన్ని అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ కుటుంబానికి అండగా ఉన్న వ్యక్తి మృతి చెందడం విచారకరమని అన్నారు. అతని మృతికి సంతాపం తెలియజేస్తూ వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తున్నట్లు చెప్పారు. నియోజకవర్గ ప్రజలు ఏ సమస్యల్లో ఉన్న సరే వారి సమస్యలను పరిష్కరించేందుకు తాను ముందు ఉన్నట్లు పేర్కొన్నారు.24 గంటలు తాను ప్రజలకు అందుబాటులో ఉంటానని, ఎవరికి ఎప్పుడు ఏ అవసరం వచ్చిన తనను నేరుగా కలవ వచ్చని వెల్లడించారు.ఈ కార్యక్రమంలో కొట్నాల రమేష్, వై.ఆదిబాబు, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్ లు పాల్గొన్నారు.

## రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కారం




సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : రాష్ట్రవ్యాప్తంగా జరుగుచున్న రెవెన్యూ సదస్సులు కార్య క్రమంలో భాగంగా పరవాడ మండలం భరిణికం గ్రామం లో నాయకులు పెందుర్తి శాసనసభ్యులు పంచకర్ల రమేష్ బాబు హాజరు అయి గ్రామంలో ఉన్న ఎటువంటి రెవెన్యూ సమస్యనైనా అర్జీలు పెట్టుకుంటే మీకు ఒక నెల రోజులు తర్వాత కచ్చితంగా పరిష్కారం చూపిస్తామని ప్రభుత్వం తరపున హామీ ఇవ్వడం జరిగింది అనంతరం పరవాడ ఎంపీడీవో ఆఫీసులో అధికారులతో మరియు సర్పంచులు ఎంపీటీసీలులతో సమావేశంకు హాజరు అయ్యి పరవాడ మండలంలో ఉన్న అన్ని శాఖల అధికారు లతో సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా శాసనసభ్యుల వారు అన్ని శాఖల అధికారులకు తగు సూచనలు సల హాలు ఇచ్చినారు అన్ని శాఖల అధికారులకు మీ మీ శాఖలలో ఉన్న పెండింగ్ సమస్యలపై నాకు రాత పూర్వ కంగా ఇచ్చినట్లయితే నేనుపై అధికారులతో మాట్లాడి సమ స్యను పరిష్కరిస్తానని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రెవెన్యూ సదస్సులు మాజీ జెడ్పిటిసి పైల జగన్నాధ రావు, కర్నూలు వెంకట రమణ, మోటూరు సన్యాసినాయుడు, సిరపురపు అప్పల నాయుడు, బొద్దపు శ్రీనివాస్, చింతకాయల ముత్యాలు, బుగిడి రామగోవిందరావు, నాగిరెడ్డి చిన్నారావు, అర్జిల్లి రవి, బండారురాజశేఖర్, గొన్నరమాదేవి, వర్రీ పరదేశి నాయుడు, సాలాపు శివ, పైల దినేష్, పావని, మరియు ఉమ్మడి ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు అధికారులు పాల్గొన్నారు.

# ముక్కోటి ఏకాదశి ఏర్పాట్లు సకాలంలో పూర్తి చేయాలి.

● జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.




సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 10, ముక్కోటి మహోత్సవాలు సజావుగా ప్రశాంతంగా జరిగేందుకు అధికారులకు అప్పగించిన విధులను అంకిత భావంతో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ తెలిపారు. మంగళవారం కలెక్టరేట్ భద్రాచలం ఆర్డీవో కార్యాలయం లో ముక్కోటి ఏకాదశి మహోత్సవాలు నిర్వహణ పై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. నిర్దేశించిన పనులను ఎలాంటి లోటుపాట్లు లేకుండా సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు. మహోత్సవ ఏర్పాట్లు పర్యవేక్షణ భద్రాచలం ఆర్డీవో, బందోబస్తు ఏర్పాట్లు పోలీస్ శాఖ చేపట్టాలని చెప్పారు. లాడ్జి, హెూటల్ యజమానలను లతో సమావేశం నిర్వహించి ధరల నిర్ణయించాలని సబ్ కలెక్టర్కు సూచించారు.

ఆలయ పరిసరాల్లో సీసీటీవీ లు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భద్రాచలం, దుమ్ముగూడెం లోని దేవాలయాలను విద్యుత్ దీపాలతో అలంకరించాలని సూచించారు. భక్తులు మహోత్సవాలు వీక్షణకు ఎల్ఈడి స్క్రీన్స్ ఏర్పాటు చేయాలని, హంస వాహనం తనిఖీ చేసి ధృవీకరణ నివేదిక సమర్పించాలని ఇరిగేషన్ ఈ ఈ ని ఆదేశించారు. హంస వాహనం లోకి పరిమిత సంఖ్యలో మాత్రమే అనుమతించాలన్నారు. భక్తులు గోదావరిలోకి వెళ్లకుండా పటిష్ట బారికేడ్లు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. ఆహార పదార్థాలు నాణ్యతను తనిఖీ చేసి నివేదిక అందజేయాలని ఆహార తనిఖీ, తూనికలు కొలత శాఖల అధికారులను ఆదేశించారు.

భద్రాచలం పట్టణంలో మరియు పర్ణశాలలో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు చెప్పారు. దుమ్ముగూడెం లో ప్రత్యేక టీములను ఏర్పాటు చేసి పారిశుద్ధ్య కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ప్రతి సెక్టార్ కు ఏర్పాట్లు పర్యవేక్షణకు జిల్లా అధికారులను ప్రత్యేక అధికారులుగా నియమించనున్నట్లు తెలిపారు. భక్తులకు సురక్షిత మంచినీరు సరఫరా చేయాలని చెప్పారు. భక్తులకు బస్సులు, రైల్వే సమయాలను, అలాగే జిల్లాలోని ప్రముఖ దర్శనీయ స్థలాలను తెలియజేయు చార్టులు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశించారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చే అవకాశం ఉన్నందున ఎటువంటి లోటుపాట్లు రాకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. భక్తులు వాహనాలను పార్కింగ్ చేయడానికి ఏర్పాటు చేసిన పార్కింగ్ స్థలాలకు సైనేజ్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని చెప్పారు.

భద్రాచలం కరకట్ట వద్ద మరుగుదొడ్ల నిర్మాణం లో ప్రణాళికలు సిద్ధం చేయడంలో అలసత్వం వహించిన అధికారుల పట్ల అసహనం వ్యక్తం చేశారు. తెప్పోత్సవం వైకుంఠ ఏకాదశి కార్యక్రమాలతో పాటు ఈసారి భద్రాచలం పర్యాటక కేంద్రం అభివృద్ధి పరచుటకు గాను రాష్ట్రస్థాయి కళాకారులచే భద్రాచలం ప్రాముఖ్యత తెలిపే విధంగా సాంస్కృతిక కార్యక్రమాలు మరియు గిరిజన సాంప్రదాయ వంటకాలు, వస్తువులు ప్రతిబింబించే విధంగా స్టాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. దేశంలో అన్ని విమానాశ్రయాల్లో భద్రాచలం యొక్క ప్రాముఖ్యత తెలిపే విధంగా గోడ పత్రికలు ఏర్పాటు అయ్యే విధంగా ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. భద్రాచలంలో పర్యాట కరంగా అభివృద్ధి పరుచుటకు గాను గిరిజన మ్యూజియం మరియు దుమ్ముగూడెం లో పర్యాటకులు గిరిజనుల యొక్క సాంప్రదాయం ఉట్టిపడేలా మరియు పర్యాటకులు ఆహ్లాదకరంగా గడిపే విధంగా నిర్మించడం జరుగుతుందని అదేవిధంగా కిన్నెరసాని లో పుట్టి ప్రయాణం మరియు కాటేజీల నిర్మాణం చేపడుతున్నామని కలెక్టర్ తెలిపారు.

భద్రాచలం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్లో గుంతలు పడిన రోడ్డును రెండు రోజుల్లో వెట్ మిక్సర్ తో పుడ్చాలని అధికారులను ఆదేశించారు.

ఈ సమావేశం లో జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఐటీడీఏ పీవో రాహుల్, అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, ఈవో రమాదేవి, భద్రాచలం ఆర్డీవో దామోదరరావు మరియు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన యువతకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి.




ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 10,ఆదివాసి గిరిజన గ్రామాలలో నివసిస్తున్న గిరిజన యువతకు తేనెటీగల పెంపకం ద్వారా ఉపాధి పొంది జీవనోపాధి కల్పించుకోవడానికి తేనెటీగల ప్రత్యేక శిక్షణ అందించడం జరుగుతుందని ఐటిడిఏ సహాయ ప్రాజెక్టు అధికారి డేవిడ్ రాజ్ అన్నారు అన్నారు.

మంగళవారం ఐటీడీఏ ప్రాంగణంలోని వై టి సి లో ఆదివాసి గిరిజనులకు ఏర్పాటు చేసిన తేనెటీగల పెంపకం శిక్షణా తరగతులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గిరిజన గ్రామాల్లో ఉన్న నిరుద్యోగ యువకులకు తేనెటీగల పెంపకం వై టి సి, కృషి విజ్ఞాన కేంద్రం కొత్తగూడెం ఆధ్వర్యంలో మూడు రోజుల ఉచితంగా తేనెటీగల పెంపకం గురించి మెలకువలు అందించి తేనెను సేకరించిన తర్వాత మార్కెటింగ్ ఎలా చేసుకోవాలో ఈ శిక్షణ ద్వారా తెలుసుకొని జీవనోపాధి పెంపొందించు కోవాలని ఆయన అన్నారు. తేనెటీగల పెంపకం శిక్షణ తీసుకున్న యువకులు కుటీర పరిశ్రమలు నెలకొల్పుకొని తమ కుటుంబాలను పోషించుకోవాలని, ఆదివాసి గిరిజనులు సేకరించే తేనేకు మార్కెట్లో మంచి డిమాండ్ ఉందని, తప్పకుండా శిక్షణ అవగాహన చేసుకొని గిరిజనులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఇక్కడ శిక్షణ తీసుకున్న యువకులు మీ గ్రామంలోని వేరే యువకులకు తెలియజేసి వారు కూడా తేనెటీగల పెంపకంపై మక్కువ కలిగేలా చేసి ఉపాధికి బాసటగా నిలవాలని అన్నారు. అనంతరం గిరిజన మ్యూజియంలో సందర్శించి ముక్కోటి నాటికి ట్రైబల్ మ్యూజియం పనులు పూర్తి కావాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ మరియు ప్రాజెక్టు అధికారి బి రాహుల్ ఆదేశించి నందున లైటింగ్ తో పాటు గుడిసెలు మరియు బోటింగ్ ప్రదేశాల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని, అలాగే పూర్తిస్థాయిలో ఎల్ఈడీ లైట్లు అవసరం ఉన్నచోట ఏర్పాట్లు చేయాలని సంబంధిత ఏజెన్సీదారుల కు సూచించారు. మ్యూజియం కు వచ్చే టూరిస్టుల కు చూసిన ప్రతి వస్తువు ఆకర్షించేలా కనిపించాలని ఆ విధంగా మ్యూజియం అభివృద్ధికి జరుగుతున్న పనులు అనుకున్న సమయం కంటే ముందుగానే పూర్తి చేయాలని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో ఉద్యానవన అధికారి ఉదయ్ కుమార్, ఏ పీ ఓ పవర్ ఏఈ మునీర్ పాషా, జేడీఎం హరికృష్ణ, మ్యూజియం ఇంచార్జ్ వీరస్వామి తేనెటీగల పెంపకం కోఆర్డినేటర్ శివ తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వామి పడిపూజ మహోత్సవంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి కుటుంబానీ శాలువలతో సత్కరించిన





డిసెంబర్ 10 సీ కే న్యూస్, చేగుంట:దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు.

దుబ్బాక చెరుకు శ్రీనివాస్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో అయ్యప్ప పడిపూజ మహోత్సవ కార్యక్రమము ప్రారంభమైంది. ఈ సందర్భంగా చెరుకు శ్రీనివాస్ రెడ్డి కుటుంబాన్ని శాలువాతో సత్కరించిన దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్ . ఈ కార్యక్రమంలో దుబ్బాక మండల అధ్యక్షులు కొంగరి రవి, జిల్లా ఉపాధ్యక్షులు అనంతల శ్రీనివాస్, అక్బర్ పేట భూంపల్లి మండల ప్రధాన కార్యదర్శి కోనపుర బాలు యాదవ్, ఏనగుర్తి తాజా మాజీ సర్పంచ్ గుండా శంకర్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చెరుకు అమర్ రెడ్డి, విజయ్ పాల్ రెడ్డి, సోలిపేట ప్రసాద్ రెడ్డి, నవీన్ రెడ్డి, శ్రీరామ్ నరేందర్, ఉషయ్య రాజిరెడ్డి, ఐరేణి సాయితేజ గౌడ్, మల్లాయి పల్లి శ్రీను, అక్కన్నగారి సాయికుమార్ గౌడ్, సంద్రుగు శ్రీకాంత్ అయ్యప్ప స్వాములు పాల్గొన్నారు.

## డిసెంబర్ 26 నుంచి నెహ్రూ కప్ క్రికెట్ పోటీలు.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10, భద్రాచలంలో మూడు దశాబ్దాలుగా ప్రతి ఏట అత్యంత ప్రతిష్టాకరంగా నిర్వహిస్తున్న 29వ నెహ్రూ కప్ అంతరాష్ట్ర క్రికెట్ పోటీలు డిసెంబర్ 26 నుంచి జనవరి 5వ తేదీ వరకు నిర్వహిస్తున్నట్లు నెహ్రూ వ్యవస్థాపకులు తోటమల్ల బాలయోగి, వాతాడి దుర్గా అశోక్ లు తెలిపారు. భద్రాచలంలో మంగళవారం జరిగిన సమావేశంలో ఈ మేరకు నెహ్రూ కప్ షెడ్యూల్ ని విడుదల చేశారు.

టోర్నమెంట్లో విజేతకు రూ. 50,000 వేలు, ట్రోపి, రన్నర్స్ కు రూ.30,000 వేలు, ట్రోఫీ వీటితో పాటు టోర్నమెంట్లో ప్రతిభ చాటిన వారికి బెస్ట్ బ్యాట్స్ మాన్, బెస్ట్ బౌలర్, మ్యాన్ ఆఫ్ ద సిరీస్ తదితర అవార్డ్స్ తో పాటు వ్యక్తిగత బహుమతులు అందజేయడం జరుగుతుందని తెలిపారు. టోర్నమెంట్ లో పాల్గొనేందుకు ఆసక్తిగల ప్రముఖ పేరొందిన క్రికెట్ జట్లు డిసెంబర్ 15వ తేదీలోగా తమ ఎంట్రీల ను కన్వీనర్,ఎస్ కే సలీం, అబ్బాస్ ఫుట్ వేర్, క్రికెట్ గ్రౌండ్ ఎదురుగా, భద్రాచలం, సెల్ 9440101108 అనే చిరునామాకు పంపించగలరని వెల్లడించారు.

గత 30 ఏళ్లుగా నెహ్రూ కప్ క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్నామని, ఈసారి నిర్వహించే ఈ టోర్నమెంట్ కూడా ఎప్పటిలాగే అందరూ తమ అమూల్యమైన సలహాలు, సహకారం అందజేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో నెహ్రూ కప్ క్రికెట్ టోర్నమెంట్ అధ్యక్షులు అట్లూరి శ్రీధర్, ప్రధాన కార్యదర్శి దాట్ల శ్రీనివాసరాజు, కన్వీనర్ ఎస్కే సలీం, కోశాధికారి కుంచాల సదానందం (సిద్దు) ఉపాధ్యక్షులు గుమ్ములూరి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి మడిపల్లి నాగార్జున తదితరులు పాల్గొన్నారు

## రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ బీసీ సంఘం అధ్యక్షునికి శుభాకాంక్షలు

తెలియజేసిన తెలంగాణ బీసీ కార్యదర్శి విజయ్ కుమార్



సి కే న్యూస్ షాద్ నగర్ :డిసెంబర్ 10:విజయవాడ అసెంబ్లీ ఛాంబర్ లో జాతీయ బీసీ సంక్షేమ సంఘము జాతీయ అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య బిజెపి పార్టీ నుంచి ఆంధ్రప్రదేశ్ రాజ్యసభ సభ్యునిగా నామినేషన్ వేసిన సందర్భంగా వారితో కలిసి పాల్గొనీ వారికి శుభాకాంక్షలు తెలిపిన తెలంగాణ రాష్ట్ర బీసీ కార్యదర్శి
జాతీయ బీసీ సంక్షేమ సంఘము
జి విజయ్ కుమార్



## సరోజిని వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం.

సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 10,భద్రాచలం పట్టణంలో రేగుల వెంకటేశ్వర రావు జ్ఞాపకర్థం ఆయన సతీమణి భద్రాచలం లో ఉన్న సరోజినీ వృద్ధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అక్కడ ఉన్న వృద్ధులతో కలిసి కుటుంబ అంతా భోజనం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన భర్త, జ్ఞాపకార్థం అన్నదానం, నిర్వహిస్తున్నానని, భవిష్యత్తులో వృద్ధాశ్రమాని కి తన వంతుగా సహాయ సహకారాలు అందిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద కూతురు, మంగతాయారు సాంబశివరావు రేషిక, జాహ్నవి, రెండవ కూతురు, రేవతి,నరేష్, మారిబాబు, ధారబాబు, మూడవ కూతురు,దుర్గా నాగరత్నం, సీతమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగూడెం ఏరియాలోని ఎం.వి.టీ.సీ నందు పర్యటించిన రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10,**
కొత్తగూడెం ఏరియాలోని మైన్స్ ఒకేషనల్ ట్రైనింగ్ సెంటర్ లో రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు పర్యటించారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ ఎం.షాలేం రాజు హాజరు కావడమైనది.

ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ ఎం.వి.టి.సి నందు ఉద్యోగులకు ప్రత్యేక వెకేషన్ శిక్షణ తరగతులు నిర్వహిస్తారని ఉద్యోగస్తులు వారి పరిస్థలాలను పనిచేయనప్పుడు తీసుకోవాల్సిన జాగ్రత్తలను తెలియజేస్తూ రక్షణతో ఎలా పని చేయాలో వారికి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలియజేశారు. ఎంవిటీసీ మేనేజర్ కు రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులు అడిగిన విషయాలను సంబంధిత అధికారులతో వివరించి 55 వ రక్షణ వారోత్సవ కమిటీ సభ్యులతో సింగరేణి ఏరియాలో మన కొత్తగూడెం ఏరియా మొదటి బహుమతి పొందుకోవాలని అన్నారు.

ఈ కార్యక్రమంలో జిఎం గారితో పాటు కొత్తగూడెం ఏరియా ఏఐటీయూసీ అసిస్టెంట్ బ్రాంచ్ సెక్రటరీ జే. గట్టయ్య, ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి. రజాక్, రక్షణ వారోత్సవ కమిటీ కన్వీనర్ జీవి కోటిరెడ్డి, కమిటీ సభ్యులు జి.సంబంధం, ఇందా విజయ్ సింగ్, ఎం.వి.టి.సి మేనేజర్ జి. లక్ష్మణ్, అధికారులు కలవల చంద్రశేఖర్, ఇతర అధికారులు, శిక్షణ పొందుతున్న ఉద్యోగులు, అప్రెంటిస్ అభ్యర్థులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్మించుకోవాలి.

- డి ఆర్ డి ఓ విద్యా చందన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10,**
అంతర్జాతీయ మరుగుదొడ్డి దినోత్సవం పురస్కరించు కొని నవంబర్ 19 నుండి డిసెంబర్ 10 వరకు నిర్వహించిన కార్యక్రమాల ముగింపు సభ ఐడిఓసి కార్యాలయం డిఆర్డిఏ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్డిఓ విద్యా చందన మాట్లాడుతూ ప్రతి ఇంట్లో మరుగుదొడ్డి నిర్వహించుకోవాలని,బహిరంగ మల, మూత్ర విసర్జన వల్ల అనేక రకాల వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందన్నారు. మరుగుదొడ్లను కూడా పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అనంతరం జిల్లాలో సామూహిక మరుగుదొడ్ల నిర్వహణ మరియు వ్యక్తిగత మరుగు దొడ్ల నిర్వహణ పోటీలలో గెలుపొందిన వారికి సన్మానం మరియు మేమంటోలు బహుకరించారు. వ్యక్తిగత మరుగుదొడ్డి నిర్వహణకు గాను 1) అన్నపురెడ్డిపల్లి మండలం పెద్ది రెడ్డిగూడెం గ్రామ పంచాయతీలోని కుంజా వినోద,2) బూర్గంపాడు మండలం, ముసలమడుగు గ్రామపంచాయతీ పరిధిలోని పెరుమళ్ళ శ్రీను,3) బూర్గంపాడు మండలం,పినపాక పట్టి నగర్ గ్రామపంచాయతీ పరిధిలోని గడ్డల ఇందిరా,4) మణుగూరు మండలం సమితి సింగారం గ్రామం మడకం లక్ష్మి మరియు 5) పాల్వంచ మండలం యానం బైలు గ్రామపంచాయతీ పరిధిలోని ముద్దంగుల దేవమ్మ లను సన్మానించారు. సామూహిక మరుగుదొడ్డి నిర్వహణలో బూర్గంపాడు మండలం మోరంపల్లి బంజర గ్రామంలో సంత సమీపంలో ఉన్న మరుగుదొడ్ల నిర్వహణ కు గాను పంచాయతీ సెక్రెటరీ ని సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈవో నాగలక్ష్మి, జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి మరియు అడిషనల్ డి ఆర్ డి ఓ రవి సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# రాంపురం పంట పొలాలకు బీటి రోడ్డు మంజూరుకు అర్ %�డ% బి శాఖ క్రింది స్థాయి అధికారి పరిశీలన

- పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లుతా....
- గ్రామం ఉంటేనే బిటి రోడ్డు మంజూరు:.. ఆర్ %డ%బి శాఖ అధికారి రూల్స్..



**సికే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి షేక్ రహీమ్ :**వాజేడు మండల పరిధిలో పేరూరు ఎస్సి కాలనీ నుండి రాంపురం, గగ్గురి నారాయణమ్మ చేను నుండి టేకులపేట వరకు బీటి రోడ్డు సుమారు 5కిలోమీటర్లు వరకు పరిశీలించి మంజూరు చేయాలనీ వ్యవసాయ రైతులు, అర్ %డ% బి శాఖ క్రింది స్థాయి అధికారికి తెలియజేయగా ఆ రోడ్డు రూపురేఖలు తాత్కాలికంగా పరిశీలించారు , అర్ %డ%బి శాఖ సంబందించిన పై అధికారులు ఏ.ఈ, డి. ఈ ల దృష్టికి తీసుకువెలుతానని సానుకూలంగా స్పందించి రైతులందరు సహకరించగలరుని కొన్ని సూచనలు అయన తెలిపారు ఈ రోడ్డు పరిశీలన క్రమంలో రైతులు తాడూర్ మల్లయ్య, దాసరి వెంకటేశ్వర్లు, అట్టం రఘుపతి, యర్రావుల వెంకటేశ్వర్లు,పాటు అర్ %డ%బి శాఖ క్రింది స్థాయి అధికారికి రోడ్డు మంజూరు చేయాలనీ తెలియజేసిన యాలం సర్వేశ్వరావు తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ పై రేవంత్ రెడ్డి ప్రభుత్వం మౌనం వీడాలి

- తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ ని వెంటనే అమలు చేయాలి
- ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి నల్గొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్)డిసెంబర్ 10ి:**చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బహిరంగ స్వామి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఉమ్మడి నల్లగొండ జిల్లా కోఆర్డినేటర్ కందుకూరి సోమన్న మాదిగ హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణను దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణలో అమలు చేస్తామని అసెంబ్లీ సాక్షిగా చెప్పిన రేవంత్ రెడ్డి వర్గీకరణ ఆలస్యం ఎందుకు చేస్తున్నాడు మాదిగ జాతికి సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ త్వరగా అమలు చేయడానికి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై ఎమ్మార్పీఎస్ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ యుద్ధానికి సిద్ధం కావాలని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎం ఎస్ పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు దుబ్బ రామకృష్ణ మాదిగ ,చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బోయ రామచంద్ర మాదిగ, బోయ దేవేందర్ మాదిగ, ఊదరి వెంకటేష్ మహాజన్, ఎం.జె.ఎఫ్ నాయకులు ఆరుట్ల లింగస్వామి మాదిగ, కట్టెల లింగస్వామి మాదిగ బోధన గణేష్ మాదిగ బోదుల స్వామి మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# త్వరలో అనుబంధ సంఘాల నియామకాలు

**బయోడేటాలు స్వీకరించిన వాసుపల్లి**



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** అనుబంధ సంఘాల నూతన నియామకానికి దక్షిణ నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే వైసీపీ సమన్వయకర్త ఆయా అభ్యర్థుల నుండి బయోడేటాలు స్వీకరించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం దక్షిణ వైసీపీ శ్రేణులు వారి బయోడేటాలను వాసుపల్లి కి అందజేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్కుమార్ మాట్లాడుతూ పార్టీ కోసం అహర్నిశలు కష్టపడే వారికి వైసీపీలో గుర్తింపు ఉంటుందన్నారు. పార్టీ పూర్వం వైభవం తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. పార్టీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి జనవరి నుండి కార్యకర్తలతో మమేకమయ్యేందుకు నియోజకవర్గాల వారీగా హాజరుకానున్నట్లు చెప్పారు. ప్రజలకు అండగా పార్టీ శ్రేణులంతా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డుల అధ్యక్షులు ముత్తా బత్తుల రమేష్, పీతల వాసు, దశవంతులు మాణిక్యాలు, చిన్ని, సనపల రవీంద్ర భరత్, వాసుపల్లి రాజు, బీసెట్టి ప్రసాద్, కోన శంకర్, వడ్డాది దిలీప్, కే సతీష్, రామలక్ష్మి, దేవర మహేష్, సాగర్, షకీల్, రఫీ తాడి రవితేజ, వాసుపల్లి బంగారమ్మ, వైజాగ్ పటం పాత్రుడు, ఆకుల శ్యామ్, గనగల్ల రామరాజు, చింతకాయల వాసు తదితరులు పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితుడికి పునర్జన్మనిచ్చిన వాసుపల్లి



**కృతజ్ఞతలు తెలిపిన బాధిత దంపతులు**

**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** దక్షిణ నియోజకవర్గానికి చెందిన ఓ కిడ్నీ బాధితుడికి మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సహాయ సహకారాలందజేసి పునర్జన్మ అందించారు. ఆశీలమెట్ట కార్యాలయంలో మంగళవారం ఉదయం దంపతులిద్దరూ వాసుపల్లి గణేష్ కుమార్ ను కలిసి స్వీట్స్ పుష్పగుచ్చం అందజేసి శాలువా కప్పి సత్కరించారు. ఈ సందర్భంగా బాధితుడి భార్య షర్మిల మాట్లాడుతూ 29వ వార్డు ఆంతోనీ నగర్ కలకత్తా వీధికి చెందిన పోతున చంద్రశేఖర్, షర్మిల దంపతులు ఇద్దరు ఆడపిల్లలతో సంతోషంగా ఉండేవారమన్నారు. కాగా తన భర్త రెండు కిడ్నీలు పాడైపోవడంతో చనిపోయే స్థితికి వచ్చారని, మూడేళ్లుగా పిల్లలను బంధువులకు అప్పజెప్పి తన భర్తను బతికించుకోవడానికి ఎంతోమంది కాళ్లు పట్టుకున్నానని ఆవేదన వ్యక్తం చేసింది. వార్డు అధ్యక్షుడు పీతల వాసు సహకారంతో తమ దేవుడు వాసుపల్లి గణేష్ కుమార్ ను కలిశానన్నారు. వెంటనే కేజీహెచ్ లో కిడ్నీ మార్పిడి కోసం జరిగే మెడికల్ బోర్డుతో మాట్లాడి, ఎమ్మెల్యేగా వాసుపల్లి ఇచ్చిన లేఖతో తన భర్త తిరిగి పునర్జన్మ అందుకున్నాడని షర్మిల ఆనందం వ్యక్తం చేశారు. వాసుపల్లి గణేష్ కుమార్ అందించిన సహాయ సహకారాలకు కాళ్లు కడిగి నీళ్లు జల్లుకోవాలని బాధితురాలు భావోగ్వేదానికి లోనైంది. ఆరోగ్యం కుదుటిపడిన తన భర్తతో కలిసి వాసుపల్లిని కలవడం ఎంతో ఆనందం కలిగించిందని వెల్లడించారు. అలాగే తన పిల్లలు తన వద్దకు చేరుకున్నారని ప్రస్తుతం కుటుంబంతో ఆనందంగా గడపడానికి వాసుపల్లి గణేష్ కుమార్ కారణమని షర్మిల తెలియజేసింది. ఈ కార్యక్రమంలో 29వ వార్డు వైసిపి అధ్యక్షుడు పీతల వాసు, కళింగ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ సనపల భరత్, 33 వార్డు అధ్యక్షుడు ముత్తా బత్తుల రమేష్, మహేష్, సాగర్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ శ్రీ నూకాలమ్మ అమ్మవారిని దర్శించుకున్న విశాఖ సౌత్ ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ దంపతులు



**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** జనసేన పార్టీ విశాఖ నగర అధ్యక్షులు, విశాఖ దక్షిణ నియోజకవర్గం శాసనసభ్యులు వంశీకృష్ణ శ్రీనివాస్ , పద్మజ దంపతులు అనకాపల్లిలో కొలువైన శ్రీ శ్రీ శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు . ఆలయ సిబ్బంది ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయ పెద్దలు అమ్మవారి చిత్ర పటాన్ని , ప్రసాదాన్ని అందజేశారు. కార్యక్రమంలో పెద్దలు జయవీర్ , స్థానిక కూటమి నాయకులు పాల్గొన్నారు.

# షెల్టర్ మానిటర్ కమిటీ మీటింగ్ ఏర్పాటు

**ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ డాక్టర్ లక్ష్మి, ఎంవిపీ ఎస్ ఐ ధనుంజయ నాయుడు**




**సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 :** పెద్ద వాల్తేర్ దళాయి వారి వీధిలో ఉన్న జీవీఎంసీ వారి ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ వారు నిర్వహిస్తున్న పట్టణ నిరాశ్రయుల వసతి గృహం నందు ఈరోజు షెల్టర్ మానిటర్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేయడమైనది ఇందుకు ముఖ్య అతిథిగా రెడ్ క్రాస్ డాక్టర్ లక్ష్మి . ఎంవిపీ ఎస్ ఐ ధనుంజయ నాయుడు పెద్ద వాల్తేర్ వార్డు ప్రెసిడెంట్ శంకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ హోం లెస్ షెల్టర్ పెద్ద వాల్తేర్ విశాఖపట్నం.

# పారిశుద్ధ్య నిర్వహణపై నిర్లక్ష్యం చేయవద్దు

- ఎంపీవో వెంకటేశ్వరరావు



**సి కె న్యూస్, పినపాక నియోజకవర్గం డిసెంబర్ 10**
పంచాయతీ లలో సెక్రటరీలు
పారిశుద్ధ్యం నిర్వహణపై నిర్లక్ష్యం చేయరాదని పినపాక ఎంపీఓ వెంకటేశ్వరరావు సూచించారు. మంగళవారం పినపాక, జానంపేట, దుగినే పల్లి లో ఆయన పారిశుధ్య పనులను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయతీ కార్యదర్శులు గ్రామపంచాయతీ లలో పారిశుధ్యం తో పాటు శానిటేషన్, విద్యుత్ దీపాల నిర్వహణ, మంచినీటి ట్యాంకులను శుభ్రంగా ఉంచడం వంటి పనులు కచ్చితంగా చేపట్టాలన్నారు. గ్రామాల్లో నీటి నిల్వలు లేకుండా చూడటమే కాకుండా ఫ్రైడే డ్రైడే పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు.
కాలువలో ఎప్పటికప్పుడు చెత్తాచెదారం తొలగించాలని సూచించారు. ఇంటి పన్నుల వసూలు, రికార్డులు, ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలను సక్రమంగా నిర్వహించిన సెక్రటరీలను అభినందించారు. అనంతరం గ్రామపంచాయతీ రికార్డులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీలు ఉమామహేశ్వరరావు, రహీం, సంధ్య, జైపాల్ రెడ్డి , తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మార్పీఎస్ నూతన మండల, మున్సిపాలిటీ కమిటీల ఎన్నిక

-మండల అధ్యక్షులుగా బొడ్డు శ్రావణ్ మాదిగ
-మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఎర్ర శంకర్ మాదిగ



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి (శ్రీనివాస్) డిసెంబర్ 10**చౌటుప్పల్ మండలం ఎమ్మార్పీఎస్ మండల కమిటీ సమావేశం మంగళవారం ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోయ లింగస్వామి మాదిగ అధ్యక్షతన నిర్వహించారు. అనంతరం నూతన ఎమ్మార్పీఎస్ చౌటుప్పల్ మండల మరియు మున్సిపాలిటీ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా బొడ్డు శ్రావణ్ మాదిగ, మున్సిపాలిటీ అధ్యక్షులుగా ఎర్ర శంకర్ మాదిగ, ప్రధాన కార్యదర్శిగా ఎర్ర గౌతమ్ మాదిగ ఉపాధ్యక్షుడిగా చీమకండ్ల శ్రీనివాస్ మాదిగ, కార్యదర్శిగా గుడ్డేటి ప్రవీణ్ మాదిగ, సహాయ కార్యదర్శిగా బొడ్డు గణేష్ మాదిగ లు ఎన్నికయ్యారు.:.

# గ్రామీణ ప్రాంతాల నుండి ప్రపంచ స్థాయి వరకు క్రీడల్లో ఎదగాలి



డిసెంబర్ 10 సీ కే న్యూస్
చేగుంట, మాసాయిపేట మండలం
జిల్లాలోని అన్ని మండలాలతో పోటీపడి అభివృద్ధి పదంలో సాగాలి
నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి
గ్రామీణ ప్రాంతాల నుండి ప్రపంచ స్థాయి వరకు విద్యార్థులు క్రీడల్లో ఎదగాలని ఉద్దేశంతో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి క్రీడల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి సీఎం కప్ 2024 మండల స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించడం జరిగిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి నర్సాపూర్ నియోజకవర్గ ఇన్చార్జి ఆవుల రాజిరెడ్డి అన్నారు, మంగళవారం వెల్దుర్తి, మాసాయిపేట. మండలాలలో సీఎం కప్ క్రీడలను మండల ప్రత్యేక అధికారి రాకేష్ కుమార్ తో కలిసి వారు ప్రారంభించారు, ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్ర అవతరణ తర్వాత కొత్తగా ఏర్పడిన మాసాయిపేట మండలం,ఎన్నో వ్యయ ప్రయాసలకు తట్టుకొని సాధించుకున్న మండలం అని అలాంటి మండలం అన్ని రంగాలలో రాణించి జిల్లాలో ఉత్తమ మండలంగా మాసాయిపేట ఎదగాలని ఆయన ఆకాంక్షించారు, మాసాయిపేట మండలానికి ఎల్లవేళల సాయ సహకారాలు అందించడానికి కృషి చేస్తానని అన్నారు, అలాగే పాఠశాలల అభివృద్ధి కోసం దాతలు వారి వారి స్థాయిని బట్టి అభివృద్ధికి సహకారం అందించాలని కోరారు, క్రీడల పట్ల ఆసక్తి ఉన్న విద్యార్థులను గుర్తించాల్సిన అవసరం పాఠశాల పిటి ఉపాధ్యాయుల పైన ఉందని అలాంటివారిని ప్రోత్సహించి రాష్ట్రస్థాయిలో రాణించే విధంగా ప్రోత్సాహం అందించాలని ఉపాధ్యాయులను కోరారు,ఈ కార్యక్రమంలో మాసాయిపేట తహసిల్దార్ జ్ఞాన జ్యోతి, మాసాయిపేట ఎంఈఓ లీలావతి, వెల్దుర్తి ఎంఈఓ యాదగిరి, ఎంపీడీవో ఉమాదేవి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, మాసాయిపేట మాజీ ఎంపీటీసీ కృష్ణారెడ్డి, వెల్దుర్తి మండల పార్టీ అధ్యక్షుడు మహేష్ రెడ్డి, జిల్లా సీనియర్ నాయకులు నరేందర్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ సుధాకర్ గౌడ్, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సాంబయ్య, నాయకులు
శేఖ గౌడ్, కిష్టా గౌడ్, దుర్గ గౌడ్, జీతయ్య గారి కృష్ణ, శేఖర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు..

# రెండు మిస్సింగ్ కేసులును ఛేదించిన విశాఖ నగర పోలీసులు





సి కె న్యూస్ విశాఖపట్నం ప్రతినిధి ( రవికుమార్ ) డిసెంబర్ 10 : విశాఖ నగరంలో ఎం.వీ.పీ పోలీస్ స్టేషన్ మరియు భీమిలి పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదు అయిన మిస్సింగ్ కేసులలో వారి ఆచూకీ కనుగొని ఈ రోజు వారి కుటుంబ సభ్యులుకు క్షేమంగా అప్పగించడమైనది. డా.శంఖబ్రత బాగ్చి, ఐ.పీ.ఎస్, కమీషనర్ ఆఫ్ పోలీస్ మరియు అదనపు జిల్లా మేజిస్ట్రేట్ ఎం.వీ.పీ పోలీసులను మరియు భీమిలి పోలీసులను అభినందించారు.

# పోగొట్టుకున్న మొబైల్ అప్పగించిన ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి



పెబ్బేరు డిసెంబర్10 (సి కే న్యూస్)
పెబ్బేరు పట్టణానికి చెందిన మల్లేష్ అనే వ్యక్తి తన మొబైల్ ఎక్కడో పడేసుకున్నాడు.అనంతరం దగ్గరలోని పెబ్బేరు పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశాడు.పోలీసులు సీఈఐఆర్ అప్లికేషన్ ద్వారా ఫోనును గుర్తించి ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డి మంగళవారం రోజున బాధితునికి అప్పగించారు. ఇందుకు గాను బాధితుడు ఎస్ఐ హరిప్రసాద్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపాడు.

# శ్రీ మహాఅయ్యప్ప స్వామి పడిపూజ కార్యక్రమం నిర్వహించిన దుబ్బాక చెరుకు శ్రీనివాస్ రెడ్డి

కార్యక్రమం లో పాల్గొన్న చేగుంట కాంగ్రెస్ నాయకలు





డిసెంబర్ 10 సీ కే న్యూస్,
చేగుంట, కాంగ్రెస్ నాయకులు దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి నిర్వహించిన శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజా కార్యక్రమం దుబ్బాక లో ,శ్రీనివాస్ రెడ్డి తన క్యాంపు ఆఫీసులో అంగరంగ వైభవంగా శ్రీ అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమం నిర్వహించారు, అందులో భాగంగా ముందుగా మహా గణపతి హెూమం, అయ్యప్ప పడిపూజ ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్రమానికి చేగుంట మండల్ కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,దుబ్బాక యూత్ అధ్యక్షులు సయ్యద్ ఉస్మాముద్దీన్, జనరల్ సెక్రటరీ సాయికుమార్ గౌడ్, కిసాన్ సెల్ అధ్యక్షులు చౌదరి శ్రీనివాస్, మాజీ పి ఏ సి ఎస్ చైర్మన్ తాడేం వెంగల్ రావు, సాబేర్, కాంగ్రెస్ యూవ నాయకులు సంద్రుగు శ్రీకాంత్, సంద్రుగు రాజు, గడ్డ మీద శివకుమార్, గడ్డ మీద కృష్ణ, జగన్ లాల్, మహేష్, రాజు,అయ్యప్ప స్వాములు భక్తులు పాల్గొని ఆ అయ్యప్ప స్వామిని మనసారా స్మరించుకొని అనంతరం తీర్థప్రసాదాలు స్వీకరించడం జరిగింది.

# తెలంగాణ తల్లి పుస్తె మెట్టే ఎటుపోయాయి...

-కెసిఆర్ పేరు తలవనిదే నీకు పొద్దు గడవదు......



పెబ్బేరు డిసెంబర్ /10 (సి కే న్యూస్)ఈ రోజు పెబ్బేరు మండలకేంద్రం లోని తెలంగాణ తల్లి చౌరస్తా లో తెలంగాణ తల్లి విగ్రహ మార్పులు చేసినందుకు గాను బిఆర్ఎస్ ఉమ్మడి మండలాల అధ్యక్షులు వనం రాములు దిలీప్ రెడ్డి వెంకటయ్య ఆధ్వర్యం లో పాలాభిషేకం నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగినది. టిఆర్ఎస్ ముఖ్యనాయకులు మాట్లాడుతూ మార్పు మార్పు అంటూ ప్రజలను మభ్యపెట్టి గద్దెనెక్కిన రేవంత్ రెడ్డి ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావాల్సింది పోయి తెలంగాణ తల్లి విగ్రహాన్ని మార్చడం ఏంటని పలువురు బిఆర్ఎస్ నాయకులు అన్నారు. వారు మాట్లాడుతూ తెలంగాణ తల్లిని నిరుపేద మహిళగా మార్చడం నీకే చెల్లిందని, ఏ తెలంగాణ తల్లి అంటే బంగారు నగలు , వడ్డాణం పట్టు చీర ఉండవద్దా అని ప్రశ్నించారు. నీ భార్య పిల్లలు కూడా ఒంటినిండా సొమ్ములు లేకుండానే తిరుగుతున్నారా. ఐన ఏ ఒక్క రోజు కూడా జై తెలంగాణ అనని నీకు తెలంగాణ ప్రజలు సీఎం సీట్లో కూర్చోబెట్టడం ఎంత విడ్డూరం అని, ఇంకోటి తెలంగాణ విగ్రహాన్ని టిఆర్ఎస్ పార్టీ ఏర్పాటు చేయలేదని , కవులు కళాకారులు మేధావులు తమ అద్భుతమైన ఆలోచనలతో ఉద్యమకారులు రూపొందించుకున్న విగ్రహం అనే విషయాన్ని గమనించాలని, తెలంగాణ తల్లికి మెట్టెలు ఐతే పెట్టినవ్ కానీ నీ ఆరుగ్యారాంటిలకు పైసలు లేక పుస్తెలతాడు ను కుదువపెట్టుకున్నావా అని ప్రశ్నించారు. తెలంగాణ తల్లి కొత్త విగ్రహాన్ని, రేవంత్ రెడ్డి కోతి చేష్టలను సమాజం గ్రహిస్తుందని అన్నారు. కార్యక్రమం లో మునిసిపల్ చైర్మన్ కరుణశ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రె స్వామి కౌన్సిలర్లు సుమతిఎల్లయ్య పార్వతి ఎల్లారెడ్డి గోపి బాబు సింగ్లెవిండో చైర్మెన్ జగన్నాధం నాయుడు బిఆర్ఎస్ ముఖ్య నాయకులు పృద్వి రాజ్ గౌడానాయక్ విశ్వరూపం వెంకటయ్య రాజశేఖర్ శంకరనాయుడు సోషల్ మీడియా కన్వీనర్ వడ్డె రమేష్ వెంకటేశ్వర్ రెడ్డి సాయిరెడ్డి బస్వరాజ్ సత్తి నరేష్ రఘు సాయి రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# జయ రాజ్కు రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు సింగరేణికి గర్వకారణం.

సింగరేణి భవన్ లో ఆత్మీయ అభినందన సభలో సీ ఎం డీ ఎన్.బలరాం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబరు 10,
సింగరేణి ఉద్యోగి, కవి జయ రాజ్ తెలంగాణ ఉద్యమంలో పోషించిన పాత్రకు గుర్తింపుగా తామ్ర పత్రం, నగదు పురస్కారంతో సన్మానించబోతున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి చేసిన ప్రకటన సింగరేణీ యులందరికీ గర్వకారణమని సంస్థ సీఎండీ ఎన్.బలరామ్ అన్నారు. కవిగా ప్రజా చైతన్య ఉద్యమాల్లో ఆయన ముఖ్య పాత్ర పోషించడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు, అక్షరాస్యత పెంపునకు తన రచనల ద్వారా ఎంతో కృషి చేశారన్నారు. మంగళవారం సింగరేణి భవన్ లో ఏర్పాటు చేసిన అభినందన సభలో సీఎండీ ఎన్.బలరామ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం గుర్తించిన తొమ్మిది మంది కళాకారుల జాబితాలో జయ రాజ్కు చోటు దక్కడం సింగరేణీ యులందరికీ లభించిన గౌరవమన్నారు.
ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర కనీస వేతనాల సలహా మండలి ఛైర్మన్ జనక్ ప్రసాద్, డైరెక్టర్ (పర్సనల్, పి అండ్ పి) జి.వెంకటేశ్వరరెడ్డి, జీఎం (కో ఆర్డినేషన్) ఎస్డి.ఎం.సుభానీ, జీఎం(మార్కెటింగ్) రవి ప్రసాద్, జీఎం(ఐఆర్, పీఎం) కవితా నాయుడు మాట్లాడుతూ.. ప్రజా కవిగా జయ రాజ్ ఎన్నో స్ఫూర్తి గీతాలు రాశారని కొనియాడారు. ఈ సందర్భంగా జయ రాజ్ మాట్లాడుతూ.. సింగరేణి అందించిన సహకారం, ప్రోత్సాహం వల్లే తాను కవిగా, ఉద్యమ కారుడిగా ఉన్నత స్థాయికి చేరుకోగలిగానని భావోద్వేగానికి గురయ్యారు. సింగరేణి భవన్ ఉద్యోగులు, అధికారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఘనంగా సాయి ఎక్సలెంట్ పాఠశాల 27వ వార్షికోత్సవం.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 10,జూలూరుపాడు మండల కేంద్రంలో ని సాయి ఎక్సెలెంట్ పాఠశాల 27వ వార్షికోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి రోడ్డు, భవనాలు కార్యాలయం లో సీనియర్ అసిస్టెంట్ మరియు సాయి ఎక్సెలేంట్ పాఠశాల వ్యవస్థాపకులు గొల్లమండల రమేష్, ప్రధానోపాధ్యాయులు శారద ,ముఖ్య అతిథులుగా పాల్గోన్నారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, సాయి ఎక్సలెంట్ పాఠశాల వార్షకోత్సవం లో ముఖ్య అతిథిగా పాల్గొనడం ఎంతో సంతోషకరమని సాయి ఎక్సలెంట్ స్కూల్ మొట్ట మొదటి సారిగా ముగ్గురు విద్యార్థులతో ప్రారంభించి ఇప్పుడు 1000 మంది విద్యార్థులు చదువు కోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు విద్యార్థులు, నవోదయ,గురుకుల పాఠశాల కొంచింగ్ విద్యార్థులు ప్రతి సంవత్సరం పోటీ పరీక్షల్లో ఎక్కువ సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. విద్యార్థులు ఉపాధ్యాయులు బోధించే విద్యను శ్రద్ధతో అభ్యసించి ప్రతి విద్యార్థి కూడా భావితరాలకు ఆదర్శప్రాయంగా ఉండాలని, అంతేకాకుండా సాయి ఎక్సలెంట్ పాఠశాల యాజమాన్యం కూడ ప్రస్తుత, భవిష్యత్ దృష్టిలో పెట్టుకొని సాంకేతిక విద్యను అభ్యసించాలని సూచిస్తూ, ఇదే స్ఫూర్తి తో ఈ సంవత్సరం కూడా విద్యార్థులు పోటీ పరీక్షలలో మరిన్ని సీట్లు సాధించే విధంగా కోచింగు ఇవ్వాలని తెలిపారు. ప్రధానోపాధ్యాయులు శారద మాట్లాడుతూ గత ఐదు సవత్సరాల నుండి నవోదయ, గురుకులం పాఠశాల ప్రవేశ పరీక్షలో సాయి ఎక్సలెంట్ స్కూల్ లో కోచింగ్ పొందిన విద్యార్థులకు ఎక్కువ సీట్లు రావడం ఎంతో సంతోషకరమని అన్నారు. కేవలం పేద విద్యార్థులకు తక్కువ ఖర్చుతో నవోదయ, గురుకుల పాఠశాలలో విద్యార్థుల కు సీట్ వచ్చే విధంగా కోచింగ్ ఇవ్వడంతోపాటు ఈ సంవత్సరం గురుకుల పాఠశాల లో 5వ తరగతి ప్రవేశ పరీక్షలో విద్యార్థులు ఎక్కువ మొత్తంలో విద్యార్థులు గురుకుల పాఠశాలలో సీట్ సాధించే విధంగా, జవహర్ నవోదయ 6వ తరగతి ప్రవేశ పరీక్షల్లో విద్యార్థులు ఎక్కువ మొత్తంలో సీట్లు సాధించే విధంగా కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం డివిజన్ ప్రైవేట్ పాఠశాలల అసోసియేషన్ సెక్రెటరీ జో, విశ్వశాంతి స్కూల్ ప్రిన్సిపల్ నరసింహారావు, సాయి ఎక్స్లెంట్ పాఠశాల డైరెక్టర్ హుస్సేన్, కరస్పాండెంట్ ఆరబోయిన కృష్ణ ప్రసాద్ ఉపాధ్యాయులు శివకుమారి, పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సాయి ఎక్స్లెంట్ పాఠశాల ఉపాధ్యాయులు సరిత, అనిత, నభీన, జమున, ఉదయభాను, సాహితీ, సుజాత, దుర్గ భవాని, సత్యవతి, పావని, సరిత, నవ్య, కళ్యాణి, కుమారి, అరుణ, పద్మ, అఖిల, హరిత, రజిత, రాంబాబు, రామ్ కుమార్, భద్రం, నరసింహారావు, శాంతమ్మ, భారతమ్మ , విద్యార్థుల తల్లిదండ్రులు, మరియు పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

# మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో పండుగ సాయన్నకు ఘన నివాళి



పెబ్బేరు డిసెంబర్10 (సి కే న్యూస్)నిజాం నిరంకుశ పాలనను వ్యతిరేకిస్తూ,పేదలకు అండగా నిలిచి అమరుడైన పండుగ సాయన్నకు పెబ్బేరు మండల మత్స్యకార సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు.పండుగ సాయన్న వర్ధంతి సందర్భంగా మంగళవారం పెబ్బేరు పట్టణంలోని సుభాష్ చంద్రబోస్ చౌరస్తాలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మత్స్యకార సంఘం మండల అధ్యక్షులు గోల్డ్ బాలస్వామి,గోనెల సహదేవుడు మాట్లాడుతూ... పాలమూరు జిల్లాలో పేద కుటుంబంలో జన్మించిన పండుగ సాయన్న తన చిన్నతనం నుండే పేదరికంలో ఉన్న ప్రజలకు ఆకలి తీర్చడం కోసం అక్రమార్కుల అక్రమ సొమ్మును దోచి పేద ప్రజల కు పంచిన మహాయోదుడని కొనియాడారు.150 సంవత్సరాల క్రితమే సమ సమాజం గురించి అలోచించి అమలు పరిచిన మహావ్యక్తి సాయన్న అని పేర్కొన్నారు. పండుగ సాయన్న జీవిత చరిత్ర ను పాఠ్యాంశముగా చేర్చాలని,ట్యాంకుబండ్ పై సాయన్న విగ్రహాన్ని ఏర్పాటు చేసి, జయంతి, వర్ధంతి లను అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు చింతకాయల కురుమూర్తి,కర్రెన్న,చంద్రమౌళి,జ్యోతిరావు పూలే గౌరవ అధ్యక్షులు శ్రీనివాసులు,యువజన సంఘం అధ్యక్షుడు గొనేల భరత్,గొనేల రఘు,అరవింద్,దేవి ప్రసాద్,చెన్నయ్య,తిరుమలేష్,రాజు,రఘు,శ్రీను,బాలరాజు తదితరులు పాల్గొన్నారు

# ఆశ్రమ పాఠశాలలో వైద్య శిబిరం ఏర్పాటు

సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి,డిసెంబర్ 10
ఇల్లందు నియోజకవర్గ పరిధి టేకులపల్లి మండలంలోని కోయగూడెం ఆశ్రమ పాఠశాలలో సులానగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారి డాక్టర్ కందుల దినేష్ పిల్లలను పరీక్షించి అవసరమైన వారికి రక్త పరీక్షలు చేసి చికిత్సను అందించారు. ఈ సందర్భంగా పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత పరిసరాల పరిశుభ్రత చేతులు పరిశుభ్రంగా కడుక్కోవడం వల్ల ఉపయోగాలు, ఈ చలికాలంలో వచ్చే వ్యాధులైన జలుబు ఫ్లూ దగ్గు సైనసైటిస్ బ్రాంకైటిస్ ఆస్తమా వంటి వ్యాధులపై అవగాహన కల్పించారు. వంటశాలను పరిశీలించి కూరగాయలను 15 నిమిషాలు ఉప్పునీటిలో నానబెట్టి పరిశుభ్రంగా కడిగిన తర్వాతనే ఉపయోగించమని, పరిశుభ్రత నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లో రాజీ పడవద్దని వేడిగా ఉన్న ఆహార పదార్థాలనే వడ్డించమని వంట వారికి సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అమర్ సింగ్, వార్డెన్ నాగేశ్వరరావు, ఆరోగ్య విస్తరణ అధికారి దేవా, ఏఎన్ఎంలు రమా కుమారి, వెంకటరమణ, స్టాఫ్ నర్స్ సునీత తదితరులు పాల్గొన్నారు.

